# సూర్య ఉదయం

ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

సూర్య ఉదయం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర పదేశ్ ,తెలంగాణలో అన్ని నియోజకవర్గ, కేంద్రాలలో అసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునుపూర్తి వివరాలకు సంప్రదించండి.

ఐడి కార్డు ఉచితం

యం.సునీల్ కుమార్

సూర్య ఉదయం తెలుగు దిన పత్రిక ఎడిటర్

సెల్ : 08512 254632



ఎడిటర్ : యం. సునీల్ కుమార్ సంపుటి : 08 సంచిక : 253 శనివారం 05 - 09 - 2026 పేజిలు : 08 వెల రూ. 2 రూ/

Published From Kurnool : Circulated at VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam,Chittoor, Kurnool, Kadapa, Anantapuram, Hyderabad


## స్థానిక సంస్థల
# ఎన్నికలే లక్ష్యం

- ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ
- ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంపై విస్తృత చర్చ
- క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని నాయకుల నిర్ణయం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం



**అమరావతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో - మిగతా 2 లో

## ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో
# చంద్రబాబు నేడు కీలక భేటీ



- పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై చర్చించనున్న సీఎం
- చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ నేతలు
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నేడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలుతో - మిగతా 2 లో



## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం
# తప్పుడు ప్రచారం

- వైసీపీ అధ్యక్షుడు జగన్
- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ

**అమరావతి :** ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై - మిగతా 2 లో

## ఎవరెస్ట్ మంచుకు
# కొత్త ప్రమాదం



- షాకింగ్ విషయాలు వెల్లడించిన అధ్యయనం
- ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కార్యకలాపాలతో మంచు కరుగుదల
- 2023లో 8.49 లక్షల మెగాజౌళ్ల వేడి విడుదల
- ఈ వేడి 2,492 టన్నుల మంచును కరిగించగలదు
- మూత్ర విసర్జనతో వెలువడే వేడినీ అధ్యయనంలో లెక్కింపు

**ఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం వద్ద మరో ఆందోళనకర విషయం బయటపడింది. బేస్ క్యాంప్‌లో పెరుగుతున్న మానవ కార్యకలాపాలు ఖుంబు హిమానీనదం కరుగుదలను మరింత పెంచుతున్నాయని తాజా అధ్యయనం తెలిపింది. వాతావరణ మార్పులతో పాటు ఇంధన వినియోగం, మనుషుల మూత్ర విసర్జనతో విడుదలయ్యే వేడి కూడా దీనికి కారణమవుతున్నట్లు - మిగతా 2 లో

## 2027 ఫిబ్రవరి వరకు
# ఎల్ నినో ఉద్ధృతి

- భారత్‌కు పొంచి ఉన్న ముప్పు
- డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- బలపడుతున్న ఎల్ నినో- భారత్‌పై పంజా
- వర్షాలు తగ్గి భారీగా ఎండ తీవ్రత పెరిగే అవకాశం!




## ట్రంప్ దృష్టిలో మోదీ
# అగ్రస్థానంలో ఉంటారు

- అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!
- మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్



**ఢిల్లీ :** జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు - మిగతా 2 లో

## ఢిల్లీని ముంచెత్తిన
# కుండపోత వర్షం

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు - మిగతా 2 లో



## ఆ పోస్టులతో
# మాకు సంబంధం లేదు

- కొండా సురేఖ స్పష్టీకరణ
- తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ
- కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం
- కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి

**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి - మిగతా 2 లో

## దమ్ముంటే నాపై
# పోటీ చేయాలి




- తెలంగాణ రక్షణ సేన కల్వకుంట్ల కవిత
- తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత
- తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి
- బీజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ

## నిర్మాణాల నాణ్యతలో
# రాజీపడొద్దని ఆదేశం

- కొడంగల్‌లో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం
- భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం
- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



**హైదరాబాద్ :** కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళు _న్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.దౌలతాబాద్ మండలం గోకఫసల్వాద్ - మిగతా 2 లో

సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక
శనివారం 05 - 09 - 2026

# సంపాదకీయం

## మణిపూర్‌లో మరో విన్యాసం

రెండు తెగలకు చెందిన ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఈ హింసకు మీరే కారణమంటూ ఒకరినొకరు తిట్టిపోసుకుంటున్నారంటే, పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుంది. ఒక మీతీ ముఖ్యమంత్రి, నాగా, కుకీలనుంచి ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉంటే మణిపూర్ ప్రశాంతంగా ఉంటుందన్న భ్రమ వేగంగా తొలగిపోయింది. ఆరేళ్ళనాటి మీతీ--కుకీ హింస ఇప్పుడు నాగా కుకీలకు బదిలీ అయి మణిపూర్ మండుతోంది. మంగళవారం తెల్లవారుజామున మూడు నాగా గ్రామాలపై కుకీ మిలిటెంట్లు జరిపిన దాడి మంటలను మరింత ఎగదోస్తోంది. ఈ ఘటనలో నలుగురు మరణించడంతోపాటు, నాగా తెగకు చెందిన ముప్పై ఇళ్ళు, ఆస్తిపాస్తులు దగ్ధమైనాయి. దీనికి ఒకరోజు ముందు కుకీ గ్రామంపై నాగాలు దాడిచేసి నలుగురిని చంపినందుకు ప్రతీకారం ఇది.రెండు తెగల మధ్యా వరుస దాడులతో పాటు, ఉపముఖ్యమంత్రుల పరస్పర ఆరోపణలు ప్రభుత్వం పరువు మరింత దిగజార్చాయి. నాగాలమీద వరుస దాడులకు కుకీ ఉపముఖ్యమంత్రి సహకరిస్తున్నారని, ఆమె భర్త నేతృత్వంలోని కుకీ నేషనల్ ఫ్రంట్ (కెఎన్ఎఫ్--పి) మిలిటెంట్లు అత్యంత పాశవికంగా అమాయక నాగాలను ఊచకోతకోస్తున్నారని నాగా ఉపముఖ్యమంత్రి ఆరోపణ. భర్తతో కలసి నాగాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆమె మీద చర్యలు తీసుకోవాలంటూ ఈయన కేంద్రహోంమంత్రికి ఒక లేఖరాశారు. నాగా ఎమ్మెల్యేలు, నాగా తెగ పెద్దలంతా దీనిపై సంతకాలు చేశారు. ఈ ఏడాది మేలో ఆరుగురు నాగాల అపహరణ, అనంతరం ఘోరమైన స్థితిలో వారి మృతదేహాలు లభ్యం కావడం నుంచి ఇప్పటివరకూ జరిగిన పరిణామాలన్నీ ఈ లేఖలో గుర్తుచేస్తూ, మారణాయుధాలతో దాడులకు పాల్పడటంతోపాటు, ఎక్కడికక్కడ నాగాలను ఈ సంస్థ గుట్టుచప్పుడు కాకుండా చంపి, వేర్వేరు చోట్ల పూడ్చిపెడుతున్నదని వారు ఆరోపించారు. ఆ దుర్మార్గుడి కారణంగానూ, భార్య ఉపముఖ్యమంత్రిగా అతడికి రహస్యసహకారం అందిస్తున్నందునా రాష్ట్రంలో శాంతిస్థాపన సాధ్యపడటం లేదని, అందువల్ల అన్ని కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఉన్న ఒప్పందాలన్నీ రద్దుచేసి మిలిటెంట్ల ఏరివేతకు ఉపక్రమించాలన్నారు వారు. కేంద్రప్రభుత్వం తక్షణమే సాహసోపేత నిర్ణయం చేయకుంటే, మణిపూర్ చేజారిపోతుందన్నది ఆ లేఖ సారాంశం. ఇక, బుధవారం నుంచి ఆరంభం కాబోతున్న అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనవద్దంటూ కుకీ--జో ఎమ్మెల్యేలకు ఆ తెగ అత్యున్నత సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆరేళ్ళుగా కుకీలకు అన్యాయం జరుగుతున్నా, ఊచకోతలు సాగుతున్నా, స్వయంపాలన సహా చాలా డిమాండ్లను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు బేఖాతరుచేసినందున అసెంబ్లీలో కాలుపెట్టవద్దని తమ ఎమ్మెల్యేలను ఆ సంఘం హెచ్చరించింది. అరవైమంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం ఎనిమిదిమంది కుకీ ఎమ్మెల్యేలున్నారు. వీరిలో ఆరుగురు బీజేపీవారే.మణిపూర్ కొండప్రాంతాల్లో కుకీ--నాగా హింస సాగుతూండగా, లోయలో మీతీలు రాష్ట్రంలో ఎన్ఆర్సీ అమలు కోసం బంద్ పాటిస్తున్నారు. నాగా సంఘాలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతునిస్తూ మీతీ సంస్థలతో కలిసి నడుస్తున్నాయి. జనగణనకు ముందే జాతీయ పౌరపట్టికను సిద్ధంచేయాలన్నది మీతీ--నాగా ఉమ్మడి డిమాండ్. కుకీ జో సంఘాలు జనగణనను స్వాగతిస్తూనే, తమ పుట్టుపూర్వోత్తరాలూ అక్రమవలసల కట్టుకథలతో తెగను అప్రదిష్టపాల్జేసే కుట్ర బలంగా సాగుతోందంటూ ఎన్ఆర్సీని మాత్రం వ్యతిరేకిస్తున్నాయి. మణిపూర్‌లో సెప్టెంబర్ ఒకటినుంచి ఆరంభం కావాల్సిన జనగణనను వాయిదావేస్తూ ముందురోజు సోమవారం కేంద్రం తీసుకున్న నిర్ణయంతో మీతీ--నాగాల డిమాండ్ నెరవేరినట్టయింది. అయితే, ఎన్ఆర్సీని ప్రకటించేవరకూ తమపోరాటం ఆగదని ఆ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. మీతీల డిమాండ్‌కు తలొగ్గి జనగణనను వాయిదావేసిన కేంద్ర ప్రభుత్వం, కుకీ జోలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎన్నార్సీకి కూడా సానుకూలంగానే ఉన్నట్టు కనబడుతోంది. బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నార్సీకి అనుకూలంగా చేసిన తీర్మానాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి గుర్తుచేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నార్సీని అమలుచేయించే నిమిత్తం ముఖ్యమంత్రి యుమ్నమ్ ఖేమ్‌చంద్ ఇటీవలే తమ ఎమ్మెల్యేలను ఢిల్లీ పంపారు కూడా. చీలికలు పీలికలైన మణిపూర్ సమాజం మరమ్మతుకు నోచుకోవడానికి బదులు, రాబోయే రోజుల్లో మరిన్ని ఘోరాలు చూడాల్సి రావచ్చు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం

**మొదటిపేజీ తరువాయి -** తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు.వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి.ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది.ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## దమ్మున్నంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి



**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు.తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు సంకేతాలిచ్చారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు నేడు కీలక భేటీ

**మొదటిపేజీ తరువాయి -** పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి - ౧**

పరిశోధకులు గుర్తించారు.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రతి క్లైంబింగ్ సీజన్‌లో వేలాది మంది పర్వతారోహకులు, పర్యాటకులు, గైడ్లు, సిబ్బందితో సందడిగా మారుతుంది. వంట, విద్యుత్, వేడి కోసం ఎల్పీజీ, కిరోసిన్, పెట్రోల్ వాడుతున్నారు. వీటి నుంచి భారీగా వేడి విడుదలవుతోంది. మనుషుల మూత్ర విసర్జనను కూడా పరిశోధకులు లెక్కల్లోకి తీసుకున్నారు.2023 వసంతకాలంలో బేస్ క్యాంప్‌లో విడుదలైన మొత్తం వేడి 8,49,174 మెగాజౌళ్లుగా అంచనా వేశారు. ఈ వేడి దాదాపు 2,492 టన్నుల మంచును కరిగించగలదని అధ్యయనం వెల్లడించింది.1991 నుంచి 2023 వరకు ల్యాండ్సాట్ ఉపగ్రహ సమాచారాన్ని పరిశీలించగా బేస్ క్యాంప్ ప్రాంతంలో ఉష్ణోగ్రత ఏటా 0.28 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు తేలింది. ఖుంబు హిమానీనదంతో పోలిస్తే ఇక్కడ వేడెక్కుతున్న వేగం దాదాపు రెండింతలుగా ఉంది.ప్రస్తుతం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ హిమానీనదంపైనే ఉంది. పరిస్థితులు మరింత దిగజారితే క్యాంప్‌ను తరలించాల్సి రావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుత క్యాంప్‌కు నైరుతి దిశలో స్థిరమైన నేలపై రెండు ప్రత్యామ్నాయ ప్రాంతాలను కూడా గుర్తించారు.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

**మొదటిపేజీ తరువాయి -**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు.అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్‌ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

## 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ఉద్ధృతి

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్న వాతావరణ మార్పులు రానున్న రోజుల్లో మరింత దారుణంగా మారబోతున్నాయా మన దేశంలో వర్షాలు తగ్గి, ఎండ తీవ్రత ఊహించని స్థాయిలో పెరగబోతోందా అవుననే అంటోంది ప్రపంచ వాతావరణ సంస్థ. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన 'ఎల్ నినో' పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చి, ఫిబ్రవరి 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని డబ్ల్యూఎంఓ హెచ్చరించింది. దీనివల్ల వర్షపాతం, ఉష్ణోగ్రత సరళిపై గణనీయమైన ప్రభావం పడవచ్చునని పేర్కొంది. అలాగే వరదలు, కరవు, తీవ్రమైన వేడి వంటి ప్రమాదాలు కూడా తలెత్తవచ్చని ఆ సంస్థ వెల్లడించింది. ఈ దీర్ఘకాలిక ఎల్ నినో ప్రభావం భారత్ వాతావరణంపై, ముఖ్యంగా వర్షపాతం, వ్యవసాయ రంగాన్ని ఎలా దెబ్బతీయబోతోందో ఇప్పుడు ఈ కథనంలో చూద్దాం తెలుసుకుందాం.గురువారం డబ్ల్యూఎంఓ సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో ఎల్‌నినో పై కీలక విషయాలు వెల్లడించారు. "స్పానిష్ భాషలో 'ఎల్ నినో' అంటే చిన్నపిల్లవాడు అని అర్థం. కానీ ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు, మానవ సమాజాలకు మిగిల్చేది మాత్రం కోలుకోలేని దెబ్బ. పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే ఈ ఎల్ నినో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కరువులు, వరదలు, రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలకు కారణమవుతోంది. ఎల్ నినో తీవ్రత పెరిగే కొద్దీ ఈ ప్రభావాలు మరింత పెరుగుతాయని మేము అంచనా వేస్తున్నాం" అని ఆమె హెచ్చరించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సెప్టెంబర్ నెల అంచనాలో, ఎల్ నినో పరిస్థితులు వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగవచ్చని పేర్కొన్న కొద్ది రోజులకే డబ్ల్యూఎంవో ఈ అంచనాలను వెలువరించడం గమనార్హం.సాధారణంగా ఎల్ నినో ఏర్పడిన సంవత్సరాల్లో భారతదేశంలో రుతుపవనాలు బలహీనపడటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెల గణాంకాలను పరిశీలిస్తే, దేశవ్యాప్తంగా సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అంతేకాకుండా 1901 నుంచి ఇప్పటివరకు నమోదు కానంత అత్యధిక ఉష్ణోగ్రతలు ఈ ఆగస్టులోనే నమోదయ్యాయి.ఇక సెప్టెంబర్ నెలలో కూడా సుదీర్ఘకాల సగటు వర్షపాతంలో 91 శాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని ఐఎండి అంచనా వేసింది. ఇది రైతాంగానికి, ముఖ్యంగా వర్షాధార పంటలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశం.కేవలం వర్షాకాలం మాత్రమే కాదు చలికాలంపై కూడా ఎల్ నినో నీడలు అలుముకున్నాయి. ఇప్పటికే దేశంలో శీతాకాలపు రోజులు తగ్గిపోతున్నాయని దిల్లీకి చెందిన 'క్లైమేట్ ట్రెండ్స్' సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. ఉత్తర భారతదేశంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరి నెలలో ప్రతి దశాబ్దానికి ఉష్ణోగ్రత 0.69 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోందని అంచనా. మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా వరుసగా 0.58 డిగ్రీలు, 0.66 డిగ్రీల సెల్సియస్ మేర వేడి పెరుగుతోంది.ఈ ఉష్ణోగ్రతల పెరుగుదల మన ఆహార భద్రతపై నేరుగా ప్రభావం చూపుతోంది. శీతాకాలంలో పండించే ముఖ్యమైన రబీ పంట అయిన గోధుమలపై ఇది ప్రభావం చూపి పంట దిగుబడి భారీగా తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట కాలం ముగిసే సమయంలో వచ్చే ఈ వేడిగాలులు రైతులకు కోలుకోలేని దెబ్బగా మారుతున్నాయి. ఎల్ నినో సుదీర్ఘకాలం కొనసాగే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నందున, ఇటు ప్రభుత్వం అటు రైతాంగం ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీటి నిల్వల నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఉష్ణోగ్రత తట్టుకునే విత్తనాల వినియోగంపై దృష్టి సారించాల్సి ఉంది.

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు

**మొదటిపేజీ తరువాయి -** చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకు న్నారు.భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజ నకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దని ఆదేశం



**మొదటిపేజీ తరువాయి -** చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి -** సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.గత నెలలో



వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది.కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

## శ్రావణమాసం నాలుగువ శుక్రవారం సందర్భంగా భువనేశ్వరి అమ్మవారికి 108 చీరలతో మరియు 108 కలవ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ



**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి..:** కూకట్ పల్లి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానము లో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా శ్రీ భువనేశ్వరి అమ్మవారికి ఉదయం 5 గంటలకు పంచామృత అభిషేకము,108 చీరల తో , 108 కలవ పుష్పాలతో అలంకరణ చేయడం జరిగింది అని ఆలయ అర్చకులు విజయ్ తెలిపారు... ఉదయం పదిన్నరకు మహిళా మనులచే కుంకుమార్చనలు తదుపరి మంత్రపుష్పం హారతులు తదుపరి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు...

# బాలానగర్‌లో వేడెక్కిన రాజకీయం, ఉద్రిక్తత- కాంగ్రెస్ నేతల అరెస్ట్..!





**సూర్య ఉదయం ప్రతినిధి బాలానగర్...:** తెలంగాణలో ప్రజా సమస్యలు, నిరసనలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, సవాళ్లతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమం బాలానగర్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే, ఎమ్మెల్యే కృష్ణారావు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా యత్నించాయి. బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.రంగంలోకి దిగిన పోలీసులు కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను అడ్డుకున్నారు. నిరసన తెలిపిన బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, ఏ–బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల నరేందర్‌తో పాటు శివ, రవి గౌడ్, మహేందర్, శ్వేత తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## భూముల సమస్యపై ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జనసేన భారీ నిరసన దీక్షలో పాల్గొన్న జనసేన రాష్ట్ర నాయకులు






**సూర్య ఉదయం ప్రతినిధి హైదరాబాద్...:** ఈరోజు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆస్తిహక్కులను కాపాడాలి, 22–ఎ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి" అనే ప్రధాన డిమాండ్‌తో 22–ఎ భూముల సమస్య పరిష్కారం కోసం భారీ నిరసన దీక్ష నిర్వహించారు.ఈ నిరసన దీక్షలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని, 22–ఎ భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. 22–ఎ జాబితాలో భూములు చేరడం వల్ల అనేక సంవత్సరాలుగా అనుభవిస్తున్న తమ తాతల కాలం భూమిని తమ ఆస్తులను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. చట్టబద్ధమైన హక్కులతో భూములు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సమగ్ర పరిశీలన చేపట్టి, అర్హత ఉన్న భూములను 22–ఎ జాబితా నుంచి తొలగించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రజల ఆస్తిహక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ సమస్యను ఇకపై జాప్యం చేయకుండా పరిష్కరించాలని జనసేన నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ భారీ నిరసన దీక్షకు సంఘీభావంగా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి భారీ బైక్ ర్యాలీతో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## దళితుల గొంతుక మందకృష్ణ మాదిగ - ఎమ్మార్పీఎస్

**పెద్దకడబూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ**




**సూర్య ఉదయం : పెద్దకడబూరు :** భారతదేశ దళితుల గొంతుక మందకృష్ణ మాదిగ అని కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇన్చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు తెలిపారు .పెద్దకడబూరు మండల కేంద్రం లో నియోజకవర్గ కో కన్వీనర్ కొట్టాల జయన్న మాదిగ అధ్యక్షతన జరిగిన నూతన మండల కమిటీ సమావేశంలో కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ముఖ్య అతిథులు దుమ్ము వెంకటేశ్వర్లు , మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ , నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎం పీ యువరాజు మాదిగ , ఎమ్మిగనూరు అధ్యక్షులు ఎం సీ గిడ్డయ్య మాదిగ , మండల కన్వీనర్ బి రాజు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని మొదలుకొని గల్లీ వరకు దళితులకు ఎక్కడ అవమానాలు , వివక్షత జరిగినా మొదట ప్రశ్నించే గొంతుక మందకృష్ణ మాదిగ అని వారు తెలిపారు . ముప్పై ఏళ్ల క్రితం చీమకుర్తి లో మాల సువార్తమ్మ హత్య మొదలు , ప్రస్తుత వేమూరు ప్రమాద భాధితుల వరకు దళితుల పక్షాన వినబడే గొంతుక ఎమ్మార్పీఎస్ , మందకృష్ణ మాదిగ అని , దళితుల కు జరిగే అవమానలపై , వివక్షతలపై నిరంతరం మాదిగలు దళితుల పక్షాన మాట్లాడుతూ ఏ పార్టీ ప్రభుత్వాలలో దళితులకు అన్యాయం జరిగినా అది జాతి ఉన్నత స్థాయి జస్టిస్ గవాయిపై దాడి అయినా , డాక్టర్ అచ్చన్న , డాక్టర్ సుధాకర్ , ఎపీ భవన్ అధికారి అయిన . రాజకీయంగా ఆనాటి శంకర్రావు , గీతా రెడ్డి , నేటి ఎపీ హోం మంత్రి లకు అవమానాలు జరిగినా , సామాన్య దళితులకు సైతం ఏ మూలన హత్యలు , అవమానాలు , అన్యాయాలు జరిగినా భాదితులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది అని నాయకులు పిలుపునిచ్చారు .నూతన మండల కమిటీ అధ్యక్షులు గా బింగం రాజు , అధికార ప్రతినిధిగా జెబి నవీన్ , ప్రధాన కార్యదర్శి 1 2 గా బి అనిల్ , ప్రభాకర్ , ఉపాధ్యక్షులు 1 , 2 , 3 వి , సుధాకర్ , బాబు , కోశాధికారి గా నరసప్ప , కార్యదర్శులు గా రవి , యువరాజు , మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో మండల కేంద్రం పెద్దలు , యువకులు , విధ్యార్థులు పాల్గొన్నారు .

## ఎమ్మిగనూరుకు గర్వకారణం- ఆచార్య దేవప్రసాద్ రాజుకు 'రాష్ట్ర ఉత్తమ ప్రొఫెసర్' అవార్డు



**సూర్య ఉదయం ప్రతినిధి (సెప్టెంబర్ 04) ఎమ్మిగనూరు:–** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక 'రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు'కు ఎమ్మిగనూరుకు చెందిన ప్రముఖ ఆచార్యుడు, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగాధిపతి బి. దేవప్రసాద్ రాజు ఎంపికయ్యారు. విద్యాబోధన, పరిశోధనా రంగాల్లో ఆయన కనబరిచిన అత్యుత్తమ ప్రతిభకు గాను ప్రభుత్వం ఆయనకు 'ఉత్తమ ప్రొఫెసర్' అవార్డును ప్రకటించింది.ఈ నెల 5న విజయవాడలో వైభవంగా జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఎమ్మిగనూరుకు చెందిన వ్యక్తికి రాష్ట్రస్థాయిలో ఇంతటి అరుదైన గౌరవం దక్కడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు, మేధావులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆచార్య దేవప్రసాద్ రాజుకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# వార్డులో కనీస సౌకర్యాలు కల్పించడంలో మునిసిపల్ అధికారుల వైఫల్యం

**వీధి దీపాలు, తాగునీరు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి**




**సూర్య ఉదయం ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణంలోని 14వ వార్డులో ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం సత్యన్న మాట్లాడుతూ 14వ వార్డులో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారని అన్నారు. అలాగే సీసీ రోడ్లు లేక రోడ్లు అధ్వానంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.వార్డు పక్కనే ఉన్న వంక నుంచి విషసర్పాలు ఇతర ప్రమాదకరమైన జంతువులు నివాస ప్రాంతాల్లోకి వస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నప్పటికీ మునిసిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న మునిసిపాలిటీ వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. 14వ వార్డు సమస్యలను పరిష్కరించడంలో మునిసిపల్ కమిషనర్ పూర్తిగా వైఫల్యం చెందారని ఎం. సత్యన్న ఆరోపించారు.తక్షణమే 14వ వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని సీసీ రోడ్లు నిర్మించాలని, వంకను శుభ్రం చేసి విషసర్పాలు నివాస ప్రాంతాల్లోకి రాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి మునిసిపల్ కార్యాలయం ఎదుట మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ప్రజల ప్రాణాలకు, కనీస అవసరాలకు సంబంధించిన సమస్యలను అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాబు ఎం.మల్లికార్జున పివైఎల్ జిల్లా నాయకులు ఎస్.మునెప్ప అంథోనీ జకీరయ్య, రమేష్,మల్లెశన్న, రామచంద్ర, భైరన్,మాభినే,షైక్ష,ఏఐకేఎంఎస్ నాయకులు ఎల్లప్ప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బి.చంద్రశేఖర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ టి.అంజినయ్య, మరియు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు 'సూర్య ఉదయం' సబ్ ఎడిటర్ బొగ్గుల సుధాకర్, మరియు అడ్వకేట్ రమణ**





**సూర్య ఉదయం ప్రతినిధి ఎమ్మిగనూరు (సెప్టెంబర్ 04):–** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఉపాధ్యక్షులు, ప్రజాదరణ పొందిన నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఎమ్మిగనూరులోని శిల్పా ఎస్టేట్‌లోని ఆయన నివాసంలో అత్యంత వైభవంగా, అభిమానుల కోలాహలం మధ్య జరిగాయి. ఈ సందర్భంగా శిల్పా ఎస్టేట్‌లోని ఆయన నివాసం లో అభిమానుల కేరింతలు, పూల వర్షంతో సందడిగా మారింది.ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ టి. అంజినయ్య ప్రత్యేకంగా హాజరై చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారానికి చంద్రశేఖర్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల్లో, నందమూరి అభిమానుల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని, అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి విశేష సేవలందిస్తున్నారని ప్రశంసించారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, పార్టీ అధిష్టానం నుంచి మరిన్ని మంచి పదవులు, అవకాశాలు వరించాలని ఆకాంక్షించారు.అలాగే, ఈ వేడుకల్లో 'జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్' (జాప్) ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు 'సూర్య ఉదయం' పత్రిక సబ్ ఎడిటర్ బొగ్గుల సుధాకర్ పాల్గొని చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, చంద్రశేఖర్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ ప్రజాసేవలో ముందంజలో ఉండే ఆదర్శప్రాయమైన నాయకుడని కొనియాడారు.ఈ జన్మదిన వేడుకల్లో స్థానిక అడ్వకేట్ కదిరికోట రమణ, పెద్దమరివీడు గ్రామ టీడీపీ నాయకులు ఎం. రాముడు, టి. గోపాల్‌తో పాటు హ్యూమన్ రైట్స్ జిల్లా, తాలూకా ప్రతినిధులు, కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రశేఖర్‌కు ప్రత్యక్షంగా జన్మదిన అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ 'పోరుబాట'

**- బాలానగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిరసన**








**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్‌పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలానగర్‌లో 'పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దళిత నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలానగర్ కమాన్ నుంచి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రగా బయలుదేరి బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినాయక్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు రూ.10 లక్షల దళితబంధు అందించామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దళితబంధు పథకాన్ని ఎత్తివేసి దళితులను మోసం చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ అందరివాడని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు ప్రజాప్రతినిధులు వివిధ పదవుల్లో కొనసాగుతున్నారని అన్నారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన అంబేద్కర్ సాక్షిగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000 పెన్షన్, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. అయితే సుమారు 1,000 రోజుల పాలనలో హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు దళితబంధు సహా సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దళిత సంఘాల ప్రతినిధులు, నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు, 22ఏ బాధితులు, స్థానిక ప్రజలు, వివిధ కాలనీలు, బస్తీల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పగతో రౌడీషీటర్ దారుణ హత్య

**- మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల వేగవంతమైన దర్యాప్తు..**

**- ముగ్గురు నిందితుల అరెస్ట్**




**సూర్య ఉదయం ప్రతినిధి, హైదరాబాద్:** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన మహ్మద్ అబ్దుల్ రవూఫ్ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడు మహ్మద్ జావేద్ అలియాస్ హెక్లా జావేద్‌తో పాటు మహ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరిఫ్‌లను అరెస్ట్ చేయడం జరిగిందని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, మృతుడి మొబైల్‌ఫోన్‌తో పాటు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం 2024 మే 19న కర్ణాటకలో తన తమ్ముడు సాజిద్ మృతి చెందడానికి అబ్దుల్ రవూఫ్ కారణమని ప్రధాన నిందితుడు మహ్మద్ జావేద్ భావించాడు. దీంతో రవూఫ్‌పై తీవ్ర కక్ష పెంచుకున్నాడు. అంతేకాకుండా రవూఫ్ తరచూ తమను బెదిరిస్తూ, హేళన చేసేవాడని నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. దీంతో అతడిని హత్య చేసేందుకు పథకం రూపొందించినట్లు పోలీసులు తెలిపారు.పథకంలో భాగంగా సెప్టెంబర్ 2న రాత్రి సుమారు 11 గంటల సమయంలో అబ్దుల్ రవూఫ్ ఆటోలో వెళ్తుండగా ముగ్గురు నిందితులు అతడిని అడ్డుకున్నారు. ముందుగా అతడి కళ్లలో పెప్పర్ స్ప్రే కొట్టి, అనంతరం కత్తులతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో రవూఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. హత్య అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. నేరానికి ఉపయోగించిన కత్తులు, రక్తపు మరకలు ఉన్న దుస్తులు, పెప్పర్ స్ప్రే సీసాలను పల్లె చెరువు సమీపంలోని పొదల్లో దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు.

**అరామ్‌ఘర్ వద్ద అరెస్ట్**

నిందితులు కర్ణాటకలోని బసవకల్యాణ్ వైపు పారిపోతుండగా సెప్టెంబర్ 4న ఉదయం సుమారు 6 గంటలకు అరామ్‌ఘర్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు జావేద్ వద్ద నుంచి మృతుడి మొబైల్‌ఫోన్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పొదల్లో దాచిన హత్యాయుధాలు, ఇతర కీలక ఆధారాలను పోలీసులు రికవరీ చేశారు.

**ప్రధాన నిందితుడిపై 180 కేసులు**

పోలీసుల దర్యాప్తులో ప్రధాన నిందితుడు మహ్మద్ జావేద్‌కు భారీ నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడైంది. హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలో కలిపి అతడిపై సుమారు 180 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు మహ్మద్ ఆరిఫ్‌పై మూడు కేసులు, మహ్మద్ అబ్దుల్లాపై ఒక కేసు ఉన్నట్లు గుర్తించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపారు.

# మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గడ్డమీది బాలరాజు ఎంపిక



**సూర్య ఉదయం ప్రతినిధి, మేడ్చల్ జిల్లా:** ఉపాధ్యాయ వృత్తికి నిబద్ధత, సేవాభావమే ప్రాణమని నిరూపించారు జగద్గిరిగుట్ట సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకటించిన మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ సత్కారాన్ని అందుకోనున్నారు. సాధారణ వాలంటీర్ నుంచి ప్రధానోపాధ్యాయుడిగా...1999లో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే విద్యా రంగానికి తన సేవలందించాలని సంకల్పించిన బాలరాజు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్‌గా ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పట్టుదలతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ (బోటనీ), బీఈడీ పూర్తి చేశారు. తొలుత కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బోటనీ లెక్చరర్‌గా సేవలందించారు.

**బడుగు, బలహీన వర్గాల విద్యే ధ్యేయంగా...** సమాజంలో వెనుకబడిన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అతి తక్కువ ఫీజులతో అందించాలనే ఉదాత్త లక్ష్యంతో ఆయన జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ ప్రాంతంలో 'సంస్కృతి పాఠశాల'ను స్థాపించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించే ఆ ప్రాంతంలో విద్యను చేరువ చేయడమే కాకుండా, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచారు.

**విద్యాబుద్ధులతో పాటు సామాజిక సేవే లక్ష్యంగా...** కేవలం చదువుతోనే సరిపెట్టకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలను సైతం ఆయన నిత్యం నిర్వహిస్తున్నారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాల పిల్లల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు చేయూతనందిస్తూ కుర్చీలు, వంట సామగ్రిని విరాళంగా అందజేశారు. అంతేకాకుండా సామాజిక బాధ్యతగా రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ వాసుల కోసం ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు.

**బాధ్యత మరింత పెరిగింది :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై గడ్డమీది బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. భవిష్యత్తులోనూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ పాస్‌పోర్ట్ - ఇది ఉంటేనే గల్ఫ్‌కు వెళ్లండి!

**గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఏజెంట్ల మోసాలు - అప్పులు చేసి వెళ్లి నకిలీ వీసాలతో జైలుపాలవుతున్న బాధితులు - హైదరాబాద్‌లో 100పైగా నమోదైన కేసులు - ప్రధాన నిందితులపై లుకౌట్ నోటీసులు జారీ**

**గల్ఫ్ దేశాలకు పంపడానికి ఏంజెంట్ల మోసాలు**




గల్ఫ్ దేశాల్లో పని చేయాలని ఆశించే చాలా మంది అరబ్ షేక్‌ల ఇళ్లు, కార్యాలయాలు లేదా ఆయిల్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తులను నమ్మి మోసపోతుంటారు. ఈ మధ్యవర్తులు ఒక్కో వ్యక్తి దగ్గర రూ.60,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తారు. ఆ తర్వాత అవసరమైన నకిలీ పత్రాలు, విమాన టిక్కెట్లను ఏర్పాటు చేసే పనిని మరో ఏజెంట్‌కు అప్పగిస్తారు. ఇప్పటికే ఉన్న వర్క్ పర్మిట్ వీసాలను సవరించి, బాధితుల పేర్లను చేర్చి వారికి ఇస్తారు.బంధువులను కలుస్తున్నట్లు చెప్పాలని శిక్షణ : మొదట వారిని విజిట్ లేదా టూరిస్ట్ వీసాలపై దుబాయ్‌కి పంపుతారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద భద్రతా తనిఖీలను దాటడానికి తాము బంధువులను కలుస్తున్నట్లు చెప్పాలని వారికి శిక్షణ ఇస్తారు. అక్కడి నుంచి వారు పని చేయాల్సిన దేశాలకు పంపిస్తారు. ఆ తర్వాత వారి పాస్‌పోర్ట్‌లు, వీసాలు యజమానులు లేదా స్థానిక ఏజెంట్ల చేతుల్లోకి వెళ్లినవారు చాలా మంది నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతారు. యజమానులు ఇచ్చే ఆహారంపై ఆధారపడుతూనే తమ సంపాదనను కుటుంబాలకు పంపుతుంటారు. అత్యంత దుర్భరమైన పని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, బాధితులు తరచుగా సహాయం కోసం ఎంబసీలను ఆశ్రయిస్తుంటారు. వాస్తవానికి గల్ఫ్ కో–ఆపరేషన్ కౌన్సిల్ దేశాలలో ఉపాధి కోసం "ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్" పాస్‌పోర్ట్ తప్పనిసరి. ఇది అక్కడికి వెళ్లే భారతీయులకు పూర్తి రక్షణను కల్పిస్తుంది. నిబంధనల ప్రకారం కార్మికులకు సరైన వేతనాలు, బీమా సౌకర్యం అందేలా చూస్తుంది.

**నకిలీ వీసాలతో గల్ఫ్ దేశాలకు ప్రయాణం :** ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక మహిళ ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లాలని నిర్ణయించుకుంది. అక్కడ సంపాదించిన డబ్బుతో తన ఇద్దరు కుమార్తెల వివాహాలు జరిపించాలని, సొంత ఇల్లు కట్టుకోవాలని ఆమె ఆశించింది. ఇందుకోసం ఆమె తన నగలను తాకట్టు పెట్టి, ఒక ఏజెంట్‌కు రూ.70,000 చెల్లించి పాస్‌పోర్ట్, వీసా పొందారు. అయితే శంషాబాద్ విమానాశ్రయంలోని ఇమిగ్రేషన్ అధికారులు ఆమె పత్రాలను పరిశీలించగా, ఆమె నకిలీ వీసాతో ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన మరో 20 మంది మహిళలతో కలిసి ఆమె నకిలీ పత్రాలతో గల్ఫ్ దేశాలకు వెళ్తున్నట్లు నిర్ధరణ అయింది. ఏజెంట్లు చేసిన మోసం వల్లే ఆమెకు ఈ పరిస్థితి తలెత్తింది. నకిలీ వీసాలు, ఫోర్జరీ పత్రాలతో గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తూ శంషాబాద్ విమానాశ్రయంలో పట్టుబడిన వారిలో గణనీయ సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళలే ఉన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఇలాంటి 100కు పైగా కేసులను దర్యాప్తు కోసం హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

**నిందితులను గుర్తించడం ఒక సవాలు :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాలకు కార్మికులను పంపేందుకు వందలాది మంది ఏజెంట్లు పనిచేస్తున్నారు. వీరిలో చాలా మంది వైఎస్‌ఆర్ కడప, రాయచోటి, ఉభయ గోదావరి జిల్లాలు, హైదరాబాద్ ప్రాంతాలకు చెందినవారు. వైఎస్‌ఆర్ కడప జిల్లాకు చెందిన జాహిద్ అనే కీలక బ్రోకర్ తన నెట్‌వర్క్‌ను విస్తరించి భారీ స్థాయిలో ఈ దందాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆర్‌జీఐఏ పోలీసులు ఇటీవల నమోదు చేసిన ఒక కేసులో ఇతనే ప్రధాన నిందితుడు. కొందరు ఏజెంట్లు తప్పుడు చిరునామాలను ఇవ్వడం, తాము వాడిన సిమ్ కార్డులను పారేయడం వంటి చర్యల వల్ల, ఇందులో ప్రమేయం ఉన్న అసలైన బ్రోకర్లను గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. ఇటీవల నమోదైన కేసుల్లో గుర్తించిన ప్రధాన నిందితులపై లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు. ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ పాస్‌పోర్ట్‌లు కలిగిన కార్మికులు, గుర్తింపు పొందిన రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ నుంచి ఇమిగ్రేషన్ క్లియరెన్స్ పొందాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డి భద్రతా వివరాలు లీక్ - సైబర్ క్రైమ్ ఠాణాలో కేసు నమోదు

**ముఖ్యమంత్రి రహస్య వివరాలను ఎక్స్‌లో పోస్టు చేసిన తెలుగు స్క్రైబ్- జడ్ ప్లస్ కేటగిరీ భద్రత, అత్యంత రహస్య సమాచారం లీక్ - సీఎం ప్రధాన భద్రతాధికారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**



సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన భద్రత, బందోబస్తుకు సంబంధించి అత్యంత రహస్య వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేసినందుకు తెలుగు స్క్రైబ్ ఖాతా నిర్వాహకులపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ముఖ్యమంత్రి ప్రధాన భద్రతాధికారి (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేశారు. జులై 14న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇదే ఫిర్యాదుతో కేసు నమోదవ్వగా, హైదరాబాద్ నగర అడిషనల్ కమిషనర్(క్రైమ్స్) ఆదేశాలతో సైబర్ క్రైమ్‌కు బదిలీ చేసి రీ రిజిస్టర్ చేశారు.ఫిర్యాదులోని వివరాలివీ : ముఖ్యమంత్రి జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీకి సంబంధించి అత్యంత రహస్య సమాచారాన్ని తెలుగు స్క్రైబ్ ఎక్స్ అనే సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో బహిర్గతం చేసినట్లు గుర్తించామని ఫిర్యాదులో ఆ భద్రతాధికారి పేర్కొన్నారు. జూన్ 13న సీఎం దిల్లీ పర్యటన, నిమిషాల వారీగా షెడ్యూల్, బందోబస్తు ఏర్పాట్ల గురించి దిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్, అక్కడి ప్రభుత్వ అధికారిక తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, డీజీపీ సహా కొందరు అధికారులకు వైర్‌లెస్‌గా మెసేజ్ పంపించినట్లు చెప్పారు. జడ్ ప్లస్ స్థాయికి అనుగుణంగా స్పెషల్‌గా భద్రతా ఏర్పాట్లు చేయాలని సీఎం బ్లడ్ గ్రూపు, ప్రధాన భద్రతాధికారి ఫోన్ నంబర్లను ఆ మెసేజ్‌లో పేర్కొన్నట్లు ఫ్రాంక్లిన్ పేర్కొన్నారు.పర్యటన కొనసాగుతుండగానే బయటకు వివరాలు : ఈ విషయాలను తెలుగు స్క్రైబ్ తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్టు చేయడంతో భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర వివరాలు ముఖ్యమంత్రి పర్యటన కొనసాగుతుండగానే బయటకు వచ్చాయని, వైర్‌లెస్ సందేశం బహిరంగంగా వెలువరించడానికి నిబంధనల ప్రకారం అనుమతి లేదని స్పష్టం చేశారు. అధికారుల్లోనే ఎవరో ఒకరు అక్రమంగా సోషల్ మీడియా అకౌంట్‌కు వివరాలు పంపినట్లు తెలుస్తోందని, ఈ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు జరిపి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సురేఖ బర్తరఫ్‌తో కేబినెట్‌లో పెరిగిన ఖాళీల సంఖ్య - విస్తరణపై మళ్లీ ఆసక్తికర చర్చ

**మంత్రివర్గంలో మొత్తం 18 మంది మంత్రులకు అవకాశం - ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం ఆశావహుల పోటీ - పదవుల ఎంపికలో కీలకాంశాలను పరిగణనలోకి తీసుకోనున్న అధిష్ఠానం**



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటికే ఖాళీగా ఉన్న 2 మంత్రి పదవులకు తోడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో బెర్త్ ఖాళీ అయ్యింది. దీంతో ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం పెద్ద సంఖ్యలో ఆశావహులు పోటీ పడుతున్నారు. అయితే మంత్రి పదవుల ఎంపికలో సీనియారిటీతో పాటుగా సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, పార్టీకి చేసిన సేవలు, గెలుపు సామర్థ్యం, రాజకీయ అవసరాలు వంటివి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**సీనియారిటీ, సామాజిక సమీకరణాలపై ప్రత్యేక దృష్టి :**

తెలంగాణలో రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా, రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ రెండు బెర్తుల భర్తీ కోసం చాలా కాలంగా పోటీ కొనసాగుతోంది. ఆది శ్రీనివాస్, బాలు నాయక్, రాంచందర్ నాయక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ తదితర పేర్లు పలు సందర్భాల్లో తెరపైకి వచ్చాయి. ఇప్పుడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు 3 బెర్తులు భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ 3 స్థానాల భర్తీలో ప్రస్తుతం కేబినెట్‌లో ఏ సామాజికవర్గానికి ఎంత ప్రాతినిధ్యం ఉంది ఏ వర్గానికి మరింత ప్రాతినిధ్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నది పరిశీలించే అవకాశం ఉంది. దీనికి తోడు పార్టీ కోసం చేసిన సేవలు, నియోజకవర్గంలో గెలుపు సామర్థ్యం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం, పార్టీ అధిష్ఠానంతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ఈ రేసులో ముందుగా వినిపిస్తున్న పేరు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఆయన బీసీ కోటాలో బలమైన పోటీదారుగా ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. కరీంనగర్ ప్రాంతానికి కేబినెట్‌లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న లెక్కతో పాటు బీసీ సామాజిక సమీకరణాన్ని బలోపేతం చేయాలన్న దిశలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

**కొండా సురేఖ స్థానాన్ని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చ :**

ఎస్టీ కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో సీతక్క ఎస్టీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే లంబాడా సామాజిక వర్గానికి కూడా కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఉంది. బాలు నాయక్, రాంచందర్ నాయక్ పేర్లు పరిశీలనలోకి వస్తున్నాయి. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై చాలాకాలంగా ఆశలు పెట్టుకోగా, ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలా అన్నది అధిష్ఠానం ముందున్న కీలక ప్రశ్న. గడ్డం ప్రసాద్ కుమార్ పేరు గతంలో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చర్చల్లో వినిపించింది. అయితే ఆయన ప్రస్తుతం శాసనసభ స్పీకర్‌గా ఉన్నారు. స్పీకర్‌ను మంత్రి పదవిలోకి తీసుకోవాలంటే ముందుగా స్పీకర్ పదవికి మరో నేతను ఎంపిక చేయాల్సి ఉంటుంది.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా గతంలో మంత్రి పదవి కోసం వినిపించింది. ఆయనను కేబినెట్‌లోకి తీసుకుంటే పార్టీ అధ్యక్ష పదవిలో మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకే మహేశ్ కుమార్ గౌడ్ విషయంలో నిర్ణయం తీసుకోవాలంటే ప్రభుత్వం, పార్టీ రెండింటినీ సమన్వయం చేసే రాజకీయ నిర్ణయం అవసరం. ఆయన పేరు ఉన్నప్పటికీ ఇది హైకమాండ్ స్థాయిలో తేలాల్సిన అంశం. సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు వంటి పేర్ల విషయంలో పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. అయితే సుదర్శన్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు బాధ్యతలు, ప్రేమ్‌సాగర్‌రావుకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతలు లభించాయి. అన్నింటి కంటే ముఖ్యంగా కొండా సురేఖ తొలగింపు తర్వాత ఏర్పడిన ఖాళీని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చగా మారింది.

**మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం :**

ఒక మహిళా మంత్రి స్థానంలో కొత్తగా వచ్చే వ్యక్తి ఎంపికలో కూడా సామాజిక సమీకరణాలతో పాటు మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో సురేఖ తొలగింపుతో ఏర్పడిన రాజకీయ అసంతృప్తిని మరింత పెంచకుండా పార్టీకి బలాన్నిచ్చే నేతలను ఎంపిక చేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచన. ఏదేమైనప్పటికీ కేబినెట్ విస్తరణలో భాగంగా మంత్రి పదవుల భర్తీ ప్రక్రియ ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతల్లో నెలకొంది.

# గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. నిందితుడు జాన్ సైదా హర్యానాలో అరెస్ట్

**తీవ్ర కలకలం రేపిన గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు**

**మూడు నెలలైనా బాలిక ఆచూకీ దొరక్కపోవడంపై హైకోర్టు ఆగ్రహం**

**పోలీసులకు అక్షింతలు!**

**దాంతో ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డీజీపీ**

**సాంకేతిక ఆధారాలతో నిందితుడి ఆచూకీ గుర్తింపు**

గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ జాన్ సైదాను పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. మూడు నెలలుగా బాలిక ఆచూకీ లభించకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిందితుడిని పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే, గుంటూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలికను షేక్ జాన్ సైదా (రబ్బానీ) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని, మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. తన కుమార్తె అపహరణకు గురైందని, ఆమెను తమకు అప్పగించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ బాలిక తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్ ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. మూడు నెలలు గడిచినా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోవడం పోలీసుల వైఫల్యమేనని



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇలాంటి పోలీసులు ఉండటం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌ను పోలీస్ స్టేషన్‌లోకి రాకుండా అడ్డుకోవడంలో చూపిన శ్రద్ధ, బాలికను రక్షించడంలో ఎందుకు చూపలేకపోయారని న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది.ఈ కేసు దర్యాప్తులో స్థానిక పోలీసులపై తమకు నమ్మకం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, బాలికను గురువారం కోర్టులో హాజరుపరచాలని నేరుగా ఏపీ డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇంత తీవ్రంగా స్పందించడంతో, డీజీపీ సిట్ నియామకం జరిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే, సాంకేతిక ఆధారాలతో నిందితుడు జాన్ సైదా హర్యానాలో ఉన్నట్లు గుర్తించి, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని, బాలికను గుంటూరుకు తరలించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు.

# డీఎస్సీ అవకతవకలపై అధికారుల దృష్టి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్



**కౌతాళం సెప్టెంబరు5(సూర్యఉదయం):–** డీఎస్సీ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు వెలుగులోకి రావడంతో విద్యాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.కౌతాళం మండల పరిధిలో ఎస్జీటీ అభ్యర్థికి సంబంధించిన వ్యవహారం చర్చనీయాంశంగా మారడంతో అధికారులు దీనిపై సీరియస్‌గా దృష్టి సారించినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో మండలంలోని ఎంఈవో–1 రామాంజనేయులు, ఎంఈవో–2 శోభారాణి డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు.ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వాటి ప్రామాణికతను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.అభ్యర్థులు సమర్పించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఏ సంస్థ ద్వారా జారీ అయ్యాయి వాటికి సంబంధించిన వివరాలు, అభ్యర్థుల అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా ఎంపిక జరిగిందా తదితర అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అభ్యర్థులపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.డీఎస్సీ నియామక ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు అధికారులు చేపడుతున్న ఈ పరిశీలనపై అభ్యర్థుల్లోనూ ఆసక్తి నెలకొంది.

# పద్మశాలి కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

**- పద్మశాలి సంఘ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట: డీకే అరుణ**






**సూర్య ఉదయం ప్రతినిధి, నారాయణపేట:** నారాయణపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పద్మశాలి కళ్యాణ మండపాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, రఘురామయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల జీఆర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పద్మశాలి కళ్యాణ మండపం నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. పద్మశాలి సంఘంలోని ప్రతి ఒక్కరికీ ఈ కళ్యాణ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వివాహాలు, ఇతర శుభకార్యాలతో పాటు ఆలయ ఉత్సవాల నిర్వహణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పద్మశాలి వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తోందని డీకే అరుణ తెలిపారు. ముద్ర రుణాలతో పాటు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా చేనేత కార్మికులకు అవసరమైన పరికరాలను అందిస్తున్నట్లు చెప్పారు. నారాయణపేట అభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తున్నానని, ప్రజలందరి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శ్యామ్ సుందర్, సత్య రఘుపాల్ రెడ్డి, ఉమేష్, క్యాతన్ రఘు తదితర బీజేపీ నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ద

# భూదేవి హిల్స్‌లో ఘనంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా




**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్‌పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్‌లో వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమంలో దైవ సన్నిధిలో విశేష పూజలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం సరిగ్గా 8:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలో శ్రీ మహాగణపతి, శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారితో పాటు సర్వశక్తి స్వరూపిణి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దివ్య విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించనున్నారు. ఆగమ శాస్త్రోక్త పద్ధతిలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ ప్రతిష్ఠా ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలను తిలకించేందుకు, స్వామివారి కృపకు పాత్రులయ్యేందుకు ఆల్విన్ కాలనీ వాసులు, భూదేవి హిల్స్ నివాసితులు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ఘనంగా గీతమందిరలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు





**సూర్య ఉదయం ఎమ్మిగనూరు :** ఓఎమ్మిగనూరు పట్టణంలో స్వస్తిశ్రీ పరభానామ శ్రావణమాసం సందర్భంగా శ్రీ శ్రీ అవ్యకానంద సరస్వతి స్వాములు వారిచే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ఊరేగింపుతో కోలాటం నిర్వహించి ప్రారంభించారు గీతా యజ్ఞం 19 వరకు గీత యజ్ఞము జరుగను. . ఈ సందర్భంగా గీతా మందిర్ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఏం లక్ష్మన్న కార్యదర్శిఊరుకుందప్ప మాట్లాడుతూ మరియు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు గీతా యజ్ఞము గీతాప్రసంగములు ఉంటాయని అర్చకులు విష్ణువర్ధన్ శర్మ తెలియజేశారు సాయంత్రం 6-30 నుండి రాత్రి 8 గంటల వరకుఉంటాయి ఈ యజ్ఞం ద్వారా వర్షాలు సకల కోటి జీవరాసులకు మంచి జరుగుతాయని నమ్మకంతో గీత యజ్ఞాన్ని నిర్వహిస్తున్నాం అలాగే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి అలాగే చిన్నారులు కృష్ణుడు వేషాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం శ్రీకృష్ణ ఉత్సాహ విగ్రహం ప్రతంపై అలంకరించి బాజా భజంత్రీలు కోలాటంలతో ఘనంగా వైస్సార్ సర్కిల్ నుండి ఊరేగింపు తో వెళ్లి శ్రీనివాస్ సర్కిల్ నుండి గీతా మందిర్ కు చేరు కున్నారు అని ఆలయ కమిటీ కార్య దర్శి మోనే ఉరుకుందప్ప తెలిపారు కార్యక్రమంలో కోశాధికారి కే నాగేష్ అర్చకులు విష్ణువర్ధన్ శర్మ బి రఘురాం మరియు కోలాటబృందం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదు..

**కౌతాళంలో మండలం జరిగిన డీఎస్సీ పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి..వైసీపీ**

**కర్నూలు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రారెడ్డి**



**సూర్య ఉదయం ప్రతినిధి :పెద్దకడబూరు :** రైతు సంక్షేమం గురించి మాట్లాడే ముందు కూటమి నాయకులు వారి ఆత్మ పరిశీలిన చేసుకోవాలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతాంగానికి జరిగిన మేలు ఏమిటో, నేడు కూటమి పాలనలో జరుగుతున్న ద్రోహం ఏమిటో ప్రజలకు తెలుసు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు ఏమీ చేయలేదని మీరూ విమర్శలు చేయడం సరికథు మా ప్రభుత్వ హయాంలో ఎలాంటి పైరవీలు లేకుండా ఖాతాల్లో నేరుగా లక్షల రూపాయల ఉచిత పంట బీమా పరిహారం అందుకున్న విషయం నిజం కాదా అన్ని వైసీపీ కర్నూలు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రారెడ్డి ఘాటుగా స్పందించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ, పోస్టింగుల్లో సాగించిన అక్రమాలకు మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలంలో జరిగిన నియామకాలే ప్రత్యక్ష సాక్ష్యం. నిబంధనలను కాలరాసి చేసిన ఆ అక్రమాలపై మీరు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వపై ఉందని అన్నారు అంతే కాకుండా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేస్తూ, దేశానికే ఆదర్శంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను, ప్రభుత్వ సేవలను ప్రజల గుమ్మం వద్దకే చేర్చిన ఘనత వైసీపీ దే .కానీ మండలంలో ఎస్సీ కాలనీలో సచివాలయం లేక ప్రజలు అవస్థలు పడుతున్న దుస్థితి ఏర్పడిందని కనీసం అధికారులైన స్పందించి సచివాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు..

# జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

**జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్**

**ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్**

**ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో**

**శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన 17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూూ-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు 17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూూ-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న 05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించను ంది.వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన ూూా-జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత 17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది.తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు."ఈ ఏడాది మేం మరో 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎన్‌వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం."వి. నారాయణన్, ఇస్రో ఛైర్మన్

**ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు**

జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# సురేఖ బర్తరఫ్‌తో కేబినెట్ లో పెరిగిన ఖాళీల సంఖ్య విస్తరణపై మళ్లీ ఆసక్తికర చర్చ

**మంత్రివర్గంలో మొత్తం 18 మంది మంత్రులకు అవకాశం**

**ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం ఆశావహుల పోటీ**

**పదవుల ఎంపికలో కీలకాంశాలను పరిగణనలోకి తీసుకోనున్న అధిష్ఠానం**

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ ఆసక్తికర ాచర్చ మొదలైంది. ఇప్పటికే ఖాళీగా ఉన్న 2 మంత్రి పదవులకు తోడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో బెర్త్ ఖాళీ అయ్యింది. దీంతో ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం పెద్ద సంఖ్యలో ఆశావహులు పోటీ పడుతున్నారు. అయితే మంత్రి పదవుల ఎంపికలో సీనియారిటీతో పాటుగా సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, పార్టీకి చేసిన సేవలు, గెలుపు సామర్థ్యం, రాజకీయ అవసరాలు వంటివి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.సీనియారిటీ, సామాజిక సమీకరణాలపై ప్రత్యేక దృష్టి తెలంగాణలో రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా, రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ రెండు బెర్తుల భర్తీ కోసం చాలా కాలంగా పోటీ కొనసాగుతోంది. ఆది శ్రీనివాస్, బాలు నాయక్, రాంచందర్ నాయక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ తదితర పేర్లు పలు సందర్భాల్లో తెరపైకి వచ్చాయి. ఇప్పుడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు 3 బెర్తులు భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ 3 స్థానాల భర్తీలో ప్రస్తుతం కేబినెట్‌లో ఏ సామాజికవర్గానికి ఎంత ప్రాతినిధ్యం ఉంది ఏ వర్గానికి మరింత ప్రాతినిధ్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నది పరిశీలించే అవకాశం ఉంది. దీనికి తోడు పార్టీ కోసం చేసిన సేవలు, నియోజకవర్గంలో గెలుపు సామర్థ్యం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం, పార్టీ అధిష్ఠానంతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ఈ రేసులో ముందుగా వినిపిస్తున్న పేరు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఆయన బీసీ కోటాలో బలమైన పోటీదారుగా ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. కరీంనగర్ ప్రాంతానికి కేబినెట్‌లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న లెక్కతో పాటు బీసీ సామాజిక సమీకరణాన్ని బలోపేతం చేయాలన్న దిశలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.కొండా సురేఖ స్థానాన్ని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చ ఎస్టీ కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో సీతక్క ఎస్టీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే లంబాడా సామాజిక వర్గానికి కూడా కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఉంది. బాలు నాయక్, రాంచందర్ నాయక్ పేర్లు పరిశీలనలోకి వస్తున్నాయి. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై చాలాకాలంగా ఆశలు పెట్టుకోగా, ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలా అన్నది అధిష్ఠానం ముందున్న కీలక ప్రశ్న. గడ్డం ప్రసాద్ కుమార్ పేరు గతంలో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చర్చల్లో వినిపించింది. అయితే ఆయన ప్రస్తుతం శాసనసభ స్పీకర్‌గా ఉన్నారు. స్పీకర్‌ను మంత్రి పదవిలోకి తీసుకోవాలంటే ముందుగా స్పీకర్ పదవికి మరో నేతను ఎంపిక చేయాల్సి ఉంటుంది.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా గతంలో మంత్రి పదవి కోసం వినిపించింది. ఆయనను కేబినెట్‌లోకి తీసుకుంటే పార్టీ అధ్యక్ష పదవిలో మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకే మహేశ్ కుమార్ గౌడ్ విషయంలో నిర్ణయం తీసుకోవాలంటే ప్రభుత్వం, పార్టీ రెండింటినీ సమన్వయం చేసే రాజకీయ నిర్ణయం అవసరం. ఆయన పేరు ఉన్నప్పటికీ ఇది హైకమాండ్ స్థాయిలో తేలాల్సిన అంశం. సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు వంటి పేర్ల విషయంలో పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. అయితే సుదర్శన్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు బాధ్యతలు, ప్రేమ్‌సాగర్‌రావుకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతలు లభించాయి. అన్నింటి కంటే ముఖ్యంగా కొండా సురేఖ తొలగింపు తర్వాత ఏర్పడిన ఖాళీని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చగా మారింది.మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం : ఒక మహిళా మంత్రి స్థానంలో కొత్తగా వచ్చే వ్యక్తి ఎంపికలో కూడా సామాజిక సమీకరణాలతో పాటు మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో సురేఖ తొలగింపుతో ఏర్పడిన రాజకీయ అసంతృప్తిని మరింత పెంచకుండా పార్టీకి బలాన్నిచ్చే నేతలను ఎంపిక చేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచన. ఏదేమైనప్పటికీ కేబినెట్ విస్తరణలో భాగంగా మంత్రి పదవుల భర్తీ ప్రక్రియ ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతల్లో నెలకొంది.



# బాలిక ఆచూకీ ఏదీ ప్రధాని, సీఎం కష్టపడుతుంటే మీరేం చేస్తున్నారు ఏపీ పోలీసులపై హైకోర్టు ఫైర్

**గుంటూరులో అదృశ్యమైన 15 ఏళ్ల బాలిక కేసులో హైకోర్టు సీరియస్**

**వయసును లెక్కచేయకుండా ప్రధాని, సీఎం పనిచేస్తుంటే పోలీసుల నిర్లక్ష్యమేంటని ప్రశ్న**

**డీజీపీ తీరుపై న్యాయమూర్తుల ధర్మాసనం అసంతృప్తి**



రాష్ట్రంలో పోలీసుల దర్యాప్తు తీరుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మండిపడింది. 75 ఏళ్ల వయసులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 76 ఏళ్ల వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశం, రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. కానీ, పోలీసులు మాత్రం అదృశ్యమైన ఓ పదిహేనేళ్ల బాలిక ఆచూకీ కనుగొనలేకపోతున్నారని రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి హైకోర్టు వ్యాఖ్యలు చేసింది. గుంటూరుకు చెందిన బాలిక మిస్సింగ్ కేసులో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. సిట్ పేరుతో కాలయాపన చేయొద్దని స్పష్టం చేసింది.అసలేం జరిగిందంటే గుంటూరు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలిక (15) పదో తరగతి చదువుతోంది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేక్ జాన్ సైదా అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో బాలికను అతడు ట్రాప్ చేశాడు. ఈ క్రమంలో ట్యూషన్‌కు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆ యువకుడే తన కుమార్తెను తీసుకువెళ్లాడని బాలిక తండ్రి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు నెలలు గడుస్తోం ది. అయినా ఇప్పటికీ బాలిక ఆచూకీ కనిపెట్టలేదు. దీంతో బాధితుడు న్యాయం కోసం హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.సిట్ ఏర్పాటు ఓ కంటితుడుపు చర్య ఈ వ్యాజ్యంపై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విచారణ ప్రారంభం కాగానే, బాలిక ఆచూకీ ఇంకా దొరకలేదని స్టేట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎస్జీపీ) తిరుమాను విష్ణుతేజ కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై డీజీపీ సిట్ ఏర్పాటు చేశారని చెప్పారు. మిస్సింగ్ కేసును కిడ్నాప్ కేసుగా మార్చామని వివరించారు. సిట్ సభ్యుల వివరాలను కోర్టుకు అందజేశారు. ఈ వివరాలను పరిశీలించిన ధర్మాసనం పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కేవలం సిట్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటారా అని డీజీపీని ప్రశ్నించింది. ఇది కేవలం కంటితుడుపు చర్యేనని వ్యాఖ్యానించింది.విఫలమైన వారికే సిట్‌లో చోటా సిట్ కూర్పుపైనా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు నెలలుగా బాలికను కనుగొనడంలో పట్టాభిపురం పోలీసులు విఫలమయ్యారు. ఆ విఫలమైన ఠాణా పోలీసులకే మళ్లీ సిట్‌లో ఎలా స్థానం కల్పిస్తారని న్యాయమూర్తులు ప్రశ్నించారు. ఈ కేసును డీజీపీ చాలా తేలిగ్గా తీసుకున్నట్లు కనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తు ఎలా చేయాలో కోర్టు చెప్పే పరిస్థితి తెచ్చుకోవద్దని పోలీసులకు హితవు పలికారు. డీజీపీ నుంచి ఇలాంటి నిర్లక్ష్య వైఖరిని తాము ఆశించడం లేదన్నారు. ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.డీజీపీని పిలిపిస్తామన్న కోర్టు బాలిక ఆచూకీ లభించకపోతే డీజీపీ హరీశ్ కుమార్ గుప్త కోర్టును కొంత సమయం అడిగి ఉండాల్సిందని ధర్మాసనం అభిప్రాయపడింది. అది వదిలేసి గుంటూరు జిల్లా ఎస్పీని నివేదికలు అడగడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. డీజీపీ స్వయంగా రంగంలోకి దిగి సిబ్బందిని పరుగులెత్తిస్తే, బాలిక ఆచూకీ వెంటనే దొరుకుతుందని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో డీజీపీని కోర్టుకు పిలిపించేందుకు సైతం న్యాయస్థానం సిద్ధమైంది. ఈ దశలో స్పందించిన ఎస్జీపీ విష్ణుతేజ, బాలిక ఆచూకీ కనుగొనేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామని కోర్టుకు విన్నవించారు. సోమవారం నాటికి బాలికను కోర్టు ముందు హాజరుపరుస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# ఏపీలో రెండేళ్ల తర్వాత విధుల్లోకి ఇద్దరు ఐపీఎస్‌లు.. కొనసాగనున్న క్రమశిక్షణ చర్యలు

**కాదంబరి జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారులు కాంతి రాణా, విశాల్ గున్ని సస్పెన్షన్ రద్దు**

**వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ**

**వారిపై క్రమశిక్షణ, క్రిమినల్ విచారణలు యథావిధిగా కొనసాగుతాయన్న ప్రభుత్వం**

**అధికార దుర్వినియోగం ఆరోపణలపై 2024 సెప్టెంబర్‌లో సస్పెన్షన్**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాదంబరి జెత్వానీ కేసులో సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలపై ఉన్న సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. అయితే, వారిపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ, క్రిమినల్ విచారణలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.దాదాపు రెండేళ్ల క్రితం, 2024 సెప్టెంబర్ 15న ఈ ఇద్దరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వీరితో పాటు అప్పటి డీజీపీ (ఇంటెలిజెన్స్) పి. సీతారామాంజనేయులు, వెస్ట్ జోన్ ఏసీపీ కె. హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ ఎం. సత్యనారాయణలపై కూడా వేటు పడింది. భూవివాదం, బెదిరింపుల కేసుకు సంబంధించిన దర్యాప్తులో అధికార దుర్వినియోగం, విధివిధానాలు పాటించలేదనే ఆరోపణలపై వీరిని సస్పెండ్ చేశారు.

**కేసు నేపథ్యం**



2024 ఫిబ్రవరి 2న వైఎస్సార్‌సీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబైకి చెందిన నటి, మోడల్ కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై ఇబ్రహీంపట్నం పోలీసులు ఫోర్జరీ, చీటింగ్, బెదిరింపుల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరుసటి రోజే విజయవాడ పోలీసు బృందం ముంబై వెళ్లి జెత్వానీని, ఆమె తల్లిదండ్రులను అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చింది. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే తమను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్లాన్ చేశారని, తమను అక్రమంగా నిర్బంధించి వేధించారని జెత్వానీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఆరోపణలపై జరిగిన విచారణలో, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందే విమాన టికెట్లు బుక్ చేశారని, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే అరెస్టు జరిగిందని తేలడంతో ఈ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది.మరోవైపు, ఈ కేసులో జెత్వానీపై కూడా విచారణ కొనసాగుతోంది. ఆమెపై దాఖలైన ఛార్జ్‌షీట్‌లో విద్యాసాగర్ నుంచి సుమారు రూ. 1.32 కోట్లు వసూలు చేశారని సీఐడీ ఆరోపించింది. ఈ ఆరోపణలను జెత్వానీ ఖండించారు. తనపై తప్పుడు కేసు బనాయించారని, తానే బాధితురాలినని ఆమె వాదిస్తున్నారు.

## కొండా సురేఖ ఉద్వాసనతో మళ్లీ తెరపైకి 'సెంటిమెంట్

**మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఉద్వాసన**

**దేవాదాయ శాఖ మంత్రులకు పదవీ గండం అనే చర్చ**

**దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ దుస్థితి**

**ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ వరకు పలువురు మంత్రుల ఉదంతాలు**

**తాజాగా ఈ జాబితాలో చేరిన కొండా సురేఖ**



తెలంగాణ మంత్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంతో, దేవాదాయ శాఖ మంత్రి పదవికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన చర్చ మళ్లీ రాజకీయ వర్గాల్లో మొ దలైంది. 'దేవుడి శాఖ'గా పేరున్న ఈ శాఖను చేపట్టిన మంత్రులకు రాజకీయంగా కలిసి రావడం లేదనే ఓ బలమైన 'సెంటిమెంట్' దశాబ్దాలుగా కొనసాగుతోంది. తాజాగా సురేఖ ఉద్వాసనతో ఈ వాదనకు మరింత బలం చేకూరినట్లయింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి తెలంగాణ వరకు దేవాదాయ శాఖను నిర్వహించిన మంత్రుల రాజకీయ భవిష్యత్తు ఇబ్బందుల్లో పడటం చరిత్ర చూస్తే అర్థమవుతుంది. 1962లో ఉమ్మడి ఏపీ తొలి మహిళా దేవాదాయ మంత్రి సదాలక్ష్మి ఏడాదిలోనే పదవి కోల్పోయి, ఆ తర్వాత ఎన్నికల్లో ఓడిపోయారు. 1983లో ఎన్టీఆర్ కేబినెట్‌లో ఈ శాఖను చూసిన ఈలి ఆంజనేయులు కొన్ని నెలల్లోనే అనారోగ్యంతో మరణించారు. చంద్రబాబు హయాంలో దామచర్ల ఆంజనేయులు, దండు శివరామరాజు; వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎం. సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్), జూపల్లి కృష్ణారావు వంటి వారు ఈ శాఖను నిర్వహించిన తర్వాత రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవరయాంజాల్ భూముల వివాదంలో ఎమ్మెస్సార్ పదవి కోల్పోగా, దండు శివరామరాజు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఈ సెంటిమెంట్ కొనసాగింది. ఏపీలో బీజేపీ నేత మాణిక్యాలరావు 2019 ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం దేవాదాయ మంత్రిగా పనిచేసిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ బాధ్యతలు చేపట్టిన కొండా సురేఖను, బాధ్యతలు తీసుకున్న 9 నెలల్లోనే మంత్రివర్గం నుంచి తొలగించారు. దీంతో ఆమె కూడా ఈ 'సెంటిమెంట్' జాబితాలో చేరారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కేసీఆర్ హయాంలో బర్తరఫ్ అయిన మంత్రి రాజయ్య, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవి కోల్పోయిన కొండా సురేఖ ఇద్దరూ వరంగల్ జిల్లాకు చెందిన నేతలే కావడం మరో యాదృచ్ఛికం.

## వంటింటిపై ధరల పిడుగు.. ఆకాశాన్నంటిన ఉల్లి, అల్లం, వెల్లుల్లి

**సామాన్యుడి వంటింట్లో ధరల మంట**

**నెల రోజుల్లోనే రెట్టింపు స్థాయికి చేరిన ఉల్లి ధర**

**వినియోగదారుడి జేబుకు చిల్లు**

**రైతుకు గిట్టుబాటుతో ఆనందం**

**వర్షాభావంతో భారీగా పడిపోయిన దిగుబడులు**

**కొత్త పంట వచ్చేవరకు ధరలు తగ్గవంటున్న అధికారులు**



సామాన్యుడి వంటింట్లో ధరల మంట రాజుకుంది. నిత్యావసరాలైన ఉల్లి, అల్లం, వెల్లుల్లి ధరలు ఆకాశాన్నంటుతూ నెలవారీ బడ్జెట్‌ను తలకిందులు చేస్తు న్నాయి. ముఖ్యంగా ఉల్లి ధర నెల రోజుల వ్యవధిలోనే రెట్టింపు కావడంతో వినియో గదారులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. అయితే, ఈ ధరల పెరుగుదల రైతులకు మాత్రం ఊరటనిస్తోంది.హైదరాబాద్ మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో నెల క్రితం క్వింటాల్ రూ. 2,000 ఉన్న మహారాష్ట్ర ఉల్లి ధర, ఇప్పుడు ఏకంగా రూ. 5,000 మార్కును తాకింది. ఏడాది కాలంలో ఇదే గరిష్ఠ ధర అని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి బాటలోనే అల్లం, వెల్లుల్లి కూడా పయనిస్తున్నాయి. కర్ణాటక నుంచి వచ్చిన అల్లం క్వింటాల్ రూ. 16,000 పలుకుతుండగా, మధ్యప్రదేశ్ నుంచి దిగుమతి అయిన వెల్లుల్లి ధర క్వింటాల్‌కు రూ. 19,000గా నమోదైంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో కిలో వెల్లుల్లి ధర రూ. 250 దాటిపోయింది.ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం వర్షాభావ పరిస్థితులతో దిగుబడులు తగ్గడమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రలో గత జూన్, జులై నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బతింది. మరోవైపు, కర్ణాటక, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ఉల్లి సాగు గణనీయంగా పడిపోయింది. ఫలితంగా, రోజుకు 20 వేల క్వింటాళ్లు రావాల్సిన మలక్‌పేట మార్కెట్‌కు ప్రస్తుతం కేవలం 5 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వస్తోంది.ధరల పెరుగుదల వినియోగదారులకు భారంగా మారినప్పటికీ, రైతులకు మాత్రం ఆనందాన్నిస్తోంది. గతంలో గిట్టుబాటు ధర లేక పంటను రోడ్లపై పారబోసిన రైతులు, ఇప్పుడు మంచి ధర దక్కుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో కొత్త పంట మార్కెట్‌కు వచ్చే వరకు ధరలు తగ్గకపోవచ్చని, ఈ భారం తప్పదని వ్యాపారులు చెబుతున్నారు.

## రామ మందిర ట్రస్టుకు కొత్త సీఈవో... స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

**రామ మందిర నిధుల చోరీపై సిట్ నివేదికను బయటపెట్టాలని డిమాండ్**

**ప్రజల భక్తిని అపహాస్యం చేసి కోట్లు దోచుకున్నారని విమర్శ**

**తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలపై ప్రజలకు కీలక సూచనలు**

**ఓటర్లను చనిపోయినట్లు తప్పుగా చూపిస్తున్నారని ఆరోపణ**



అయోధ్య రామ మందిర నిర్మాణానికి అందిన విరాళాల్లో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం చేయడంతో వారు ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు.గురువారం హైదరాబాద్‌లో ఒవైసీ మీడియాతో మాట్లాడారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు తొలి సీఈవోగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించడంపై ఒవైసీ స్పందించారు. "గతంలో చేసిన నియామకాలు ఎవరు చేశారు ప్రభుత్వమే కదా పార్లమెంటులో బిల్లు పెట్టి ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా కోట్లాది రూపాయల దొంగతనం జరిగింది. ఇప్పుడు ఎవరిని నియమించుకున్నా అది ప్రభుత్వ ఇష్టమే. కానీ, ఆ దొంగతనం ఎవరు చేశారో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని అన్నారు.ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదై, నివేదిక కూడా సిద్ధంగా ఉన్నప్పుడు దానిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. నమ్మకం పేరుతో ఓట్లు, అధికారం సంపాదించి కొందరు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు.

**ఓటర్ల జాబితాపై సూచనలు**

తెలంగాణలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఒవైసీ అన్నారు. మ్యాపింగ్‌లో తేడాలు, ఒకే కుటుంబంలో ఆరుగురికి పైగా ఓటర్లు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నోటీసులు అందుకున్న వారు వెంటనే విచారణకు హాజరై ఆధార్ కార్డు, ఇతర పత్రాలను సమర్పించాలని సూచించారు. కొందరు ఓటర్లు బతికి ఉన్నా, తమ చిరునామాలోనే నివసిస్తున్నా, చనిపోయినట్లుగా లేదా వేరే ప్రాంతానికి మారినట్లుగా తప్పుగా నమోదు చేస్తున్నారని ఫిర్యాదులను ప్రస్తావించారు.

సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్సుకు
తెలుగు దిన పత్రిక
శనివారం 05 - 09 - 2026

# బాబోయ్ బుల్లితెర



సమాజం మారుతున్న కొద్దీ విలువలు మారడం కాదు, మారుతున్న సమాజానికి అనుగుణంగా విలువలు శాశ్వతంగా ఉండేలా చూడాలి టీవీ ఛానళ్లు. ముఖ్యంగా మానవ ఔన్నత్యం కోసం ఆయా రంగాల్లోని నిష్ణాతులైన వారితో చర్చలు జరిపిస్తూ పరిపూర్ణ మానవ సమాజం కోసం పురాణ వ్మాయం నుంచి కానీ, ఆధునిక సాహిత్యం నుంచి కానీ సందేశాలను తీసుకొని వాటిని ప్రదర్శించాలి. అలా అని మన జీవితాలను శాసించే ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు కాలంతో ఎలాగూ మారుతాయి! అదే సమయంలో ఈ సమాజం మనగడకు, వికాసానికి మీడియా మాధ్యమాలు శాశ్వత విలువలను ఎప్పుడూ ఏదో ఒక రూపంలో అందిస్తూనే ఉండాలి. ధారావాహికల్లో (సీరియళ్లు).. హింస, పరపీడనం, డాబు- దర్పాల ప్రదర్శన, ఒకరి మీద మరొకరు కుట్రలు, కుయుక్తులు చేసుకోవడం, పన్నాగాలు పన్నడం, హత్యా ప్రయత్నాలు, చిన్న పిల్లల వయసుకు మించి డైలాగులు చెప్పించడం తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. దీనివల్ల 'ఇలాగే ఉండాలేమో' అని ప్రేక్షకులు అనుకరించే ప్రయత్నం చేస్తారు. ముందుముందు కూడా ఇదే పోకడలకు పోతే సమాజం విచ్ఛిన్నమవుతుంది. ఇంతకాలం పురాణాలతోనో, నాటకాల ద్వారానో, పాటల ద్వారానో, శతకాల ద్వారానో నీతినియమాలు, ధర్మ లక్షణాలు చెప్పించి, వాటిని శ్రోతలు, పాఠకుల మనసుల్లోకి ఎక్కించేవారు. అలా స్థిరంగా ఆచరించడం వల్లనే వ్యవస్థ పరంగాను, సంస్కృతి పరంగాను, వారసత్వ పరంగానూ వేల సంవత్సరాల నుంచి భారతదేశం కుటుంబ విలువలను నిలుపుకొంటూ వస్తున్నది. రానురాను నాటకాల ప్రదర్శనలు తగ్గిపోయాయి. ప్రేక్షకుల ఆదరణ లేకపోవడం, ప్రదర్శనల ద్వారా వారికి తగినంత ఆదాయం రాకపోవడం అందుకు ప్రధాన కారణాలు. శాస్త్రసాంకేతిక రంగాలు దూసుకురావడం, వేగం పెరగడం, ప్రజలు కూడా ఉరుకుల పరుగుల జీవితానికి అలవాటు పడటం మొదలైన కర్ణుడి చావుకు అనేక కారణాల వలెనేసంహితం=సాహిత్యం కాస్తా 'కు' హితం అవుతున్నది. ఈ నేపథ్యంలోనే సీరియళ్లు దూసుకువచ్చాయి. అయితే, వాటి పోకడ మరీ దారుణంగా తయారైంది. సీరియళ్లలో ఆడవాళ్ల దుర్మార్గాలు, దాష్టీకాల వల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ప్రస్తు త కుటుంబాలపై వాటి ప్రభావం ఎంతో ఉన్నది.

'ఇవన్నీ తెలిసి మీరెందుకు సీరియల్ చూస్తున్నారు' అని ఎవరైనా నన్ను ప్రశ్నించవచ్చు. అందులోని మంచి చెడులను చెప్పడానికి నేనూ సీరియళ్లు చూస్తాను. ఆదిశంకరుల వంటివారు కూడా ఉభయభారతితో వాదనలో శృంగారపరమైన చర్చ వచ్చినప్పుడు కాస్త గడువు కోరి రాజు శరీరంలో పరకాయ ప్రవేశం చేశారు. ఏదైనా విషయం గురించి మంచి, చెడు చెప్పాలంటే మనకు తొలుత తెలిసి ఉండాలి కదా! మహిళలకు క్రూర మనస్తత్వం ఉన్నట్టు సీరియళ్లలో చూపించడం వల్ల మహిళలకే నష్టం. ఒక సీరియల్‌లో చిన్న కోడలు గయ్యాళి వలె, మరొక సీరియల్‌లో పెద్ద కోడలు బ్రహ్మరాక్షసి వలె, మరోచోట చదువుకున్న కోడలు దుష్టురాలి వలె, ఇంకో సీరియల్‌లో చదువుకున్న అత్తగారు క్రూరురాలి వలె, ఇలా అన్ని సీరియళ్లలో మహిళా ప్రతినాయికల (విలన్) పాత్రలను సృష్టిస్తున్నారు. ఇక వారి చర్యలెలా ఉంటాయం టే.. ఇదివరకే వివాహమైన వ్యక్తికి మరో వివాహం చేయాలని ప్రయత్నించడం, సదరు వ్యక్తి ధర్మచారిణిని తరిమేయాలని పన్నాగాలు పన్నడం.. లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఏకపత్నీవ్రతుడిగా కీర్తిపొందిన రాముడు కుటుంబాలకు ఇచ్చిన విలువల భరిణ రామాయణం. దాన్ని తునా తునకలు చేయడమే సీరియళ్ల పన్నాగమా లేక పంతమా పురుషుల పాత్రలు మాత్రం సందేశాత్మకంగానే ఉంటాయి. పురుషుల పాత్రలను నోట్లో నాలుక లేని వారుగానో, లేక మరీ మంచితనాన్ని ప్రదర్శించేవారుగానో చిత్రీకరిస్తారు. కానీ, సీరియళ్లలో ఆడవారి మాటలెలా ఉంటాయంటే.. 'అది ఎట్లా చేస్తున్నదో చూడు', 'దాన్ని జుట్టు పట్టు లాగి కొట్టాలి' అనే డైలాగ్‌లు కనిపిస్తుంటాయి. విష ప్రయోగాలు చేయడం, లేదా కాలో, చెయ్యో విరగ్గొట్టి మంచంలో పడేసి, కాపురం చేయకుండా చూడాలని, నూనె డబ్బాలను మెట్ల మీద కుమ్మరించడం, లేదా ఫెన్సింగ్‌కు కరెంటు షాక్ వచ్చేలా అమర్చడం%ొ% లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవే కాకుండా చేతబడులు, క్షుద్రపూజలు చేయించడం, మంత్రాలు-తంత్రాలు, మాయలు, మన్ను-మశానం అన్ని ప్రయత్నిస్తుంటారు. ఇలా మూఢనమ్మకాలను పెంచి వందల ఏండ్లు వెనుకకు ప్రేక్షకులను తీసుకుపోవడం మంచిదేనా అసలవన్నీ చూపించవచ్చా నాటక లక్షణాలు వారికి తెలియవా దేన్ని చూపించాలనేది చానళ్లు పాటిస్తున్నాయా నియమ నిబంధనల గురించి చానళ్లకు తెలియదా దర్శక-నిర్మాతలకు తెలియదా

హిందూ వ్యవస్థకు ఉన్న పవిత్రతను పోగొట్టి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే సీరియళ్లను చూసినవారు ఏం కావాలి ఎందుకంటే ఫ్యామిలీ టైమ్ అని కలిసి ఫ్యామిలీ రూంలో కూర్చొని టీవీ ఆన్ చేస్తే వచ్చే సీరియళ్లు ఇవే కదా మరి అవి భార్యల సంతృప్తి కోసం కూర్చొని చూస్తారు. ఎలాంటి సంతృప్తి అంటే పిల్లలు ఉద్యోగరీత్యా దూరప్రాంతాల్లో ఉంటే దంపతులు రోజూ బయటకు పోలేరు. కనుక టీవీల్లోనే సమయం గడుపుతారు. అలా ఉపయోగపడుతున్నాయి సీరియళ్లు. అలాంటప్పుడు సీరియల్ అవసరమే కదా అని అంటారేమో సీరియళ్లు ఆపేయాలని కాదు నేను చెప్పేది. అందులో నేరాలు- ఘోరాలు తగ్గించుకుంటే కాస్త మంచిదేమో అని నా అభిప్రాయం. ఒకతను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. ఆ విషయం తల్లికి నచ్చదు. తన కొడుక్కి ఎలాగైనా రెండో పెళ్లి చేయాలని, ఆ ఇంట్లో కారణం లేకుండానే ఉండే తమ్ముడి కూతురిని తన కొడుకుకు కట్టబెట్టాలని, అందుకు కోడలిపై ఏదో ఒక నేరం మోపి ఇంట్లోంచి వెళ్లగొట్టాలని, తెగ ప్లాన్లు వేస్తూ ఉంటుంది ఓ అత్త. నిజ జీవితంలో ఎంత కోపమున్నా కూడా ఇలా తన కుటుంబసభ్యులను చావగొట్టాలని చూస్తా రా లేదా అంగవైకల్యం వచ్చేలా చేయాలనుకుంటారా ఇలాంటి వాటిని లీనమై చూస్తున్నారు కొంతమంది ప్రేక్షకులు. ఇంకా రేపు ఏం జరుగుతుంది ఆ పిల్ల చస్తుందా లేక దాని కాలు విరుగుతుందా అని ఆడవాళ్లను తిట్టుకుంటూ కొంతమంది మగవారూ చూస్తారు. ఉత్కంఠ రేపి వదిలేస్తారు. సీరియళ్లు వినోదాత్మకంగా ఉండి మనసుకు హాయి కలిగించి సేదతీర్చేలా ఉండాలి. సమాజాన్ని కదిలించేలా చైతన్యవంతమైన కథలతో సందేశాత్మకంగా ఉండాలి. ముఖ్యంగా, ఆడ విలన్లను తగ్గిస్తే మంచిదని నా అభిప్రాయం. ఒకవేళ దుష్ట స్త్రీల గురించి చెప్పాలనుకొంటే మన ఇతిహాసాల్లో, పురాణాల్లో దుష్ట పాత్రలు లేవా వాటి వలె చిత్రీకరించి, ఏది చెప్పినా బుజ్జగించినట్టు చెప్పాలి. ఎందుకంటే ఈ సమాజంలో ఇది వరకే చాలామంది భార్యా బాధితులున్నారు. వారు మరో రకంగా హింసింపబడుతున్నారు. పెళ్లికాని 40 సంవత్సరాల బ్రహ్మచారులు, పెళ్లికాని ప్రసాదులున్నారంటే సర్దుకుపోయే మనస్తత్వం ఉన్న ఆడపిల్లలు కరువయ్యారనే కదా అర్థం! చాలామంది మహిళలు సీరియళ్లకు వ్యసనపరులైపోతున్నారు. వారు ఒక్క రోజు కూడా చూడకుండా ఉండరు. పూర్వకాలంలో విలువలు పట్టు తప్పిపోతున్న ప్రతీసారి ఎవరో ఒక మహాత్ముడు ఆధ్యాత్మిక గురువై తమ బోధనలతో మళ్లీ ఆ విలువలను నిలబెట్టే ప్రయత్నం చేసేవారు. అలా పూర్వం అనసూయ, అరుంధతి లాంటి మునిపత్నులు ఆడవారికి మంచి-చెడుల తారతమ్యం చెప్పి జ్ఞానులను చేసేవారు. వాటిని సీత, ద్రౌపది వంటివారు విని ఆచరించి చూపా రు. అలా ఈ మహిళామణుల స్థానంలో టీవీ చానళ్లు ఆకట్టుకునే సీరియళ్లతో మైత్రీ పూర్వక కథనాలను ప్రదర్శించి, ఆ విలువలను నిలబెట్టాలి. అలా సామాజిక జీవితంలో శాశ్వత విలువలకున్న ప్రాధాన్యాన్ని చెప్పాలనుకుంటే ఎవరినీ కించపరచకుండానే చెప్పవచ్చు. ఉదాహరణకు మందర లాంటి ఆయా పాత్రలకు సముచిత స్థానాన్ని ప్రాముఖ్యాన్ని లోగడ కూడా ఇచ్చేవాళ్లు. ఇప్పుడు కూడా అలా ఇస్తూ సీరియల్ తీయవచ్చు. అప్పుడే నిర్మాతలను అభ్యుదయ నిశ్శ్రేయస్సులని అనవచ్చు.

జీవితంలో రోజు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం కనుక్కొనేందుకు మంచి మాటలు లేదా మంచి నడవడికతోనే ఎలా చెప్పాలని ఆలోచించాలి. ఎందుకంటే మానవుల పరస్పర బంధాలతో కలిసి చేసే పనులు, నేర్పరితనంతో చేసే పనులకు వీటి వల్ల గండిపడి శాంతిని కోల్పోతారు. మానవ ఐక్యత లోపించి, ఎన్నో కష్టాలకు దారితీస్తుంటాయి. ఇలాంటి వ్యాకులత కలిగించే సీరియళ్ల స్థానంలో పనులు చేసి అలసిపోయిన వారికి ప్రశాంతతను కలిగించే కథనాలను ప్రసారం చేయాలి. ఏ కావ్యం రాసినా, ఏ నవల రాసినా, సాహిత్య ప్రక్రియలో ఏది రాసినా మానవ కల్యాణమే లక్ష్యంగా సాగాలి. అంతే తప్ప ద్వేషాలు- పగ-ప్రతీకారాలతో సీరియళ్లు తీస్తే, రోజూ వాటిని పదే పదే చూపెడితే ఆ ప్రభావం కొద్ది కొద్దిగా మనిషిని మృదు స్వభావం కోల్పోయేలా చేస్తుంది. మొరటుగా మారుస్తుంది. నిజ జీవితంలోనూ సాటివారిని హింసించవచ్చని అనిపించవచ్చు. అప్పుడు ఆ సీరియల్ దుష్ప్రభావం చూపిందనే అనుకోవాల్సి ఉంటుంది. అందరూ అలాంటి అత్తాకోడళ్లే ఉన్నారనుకోవద్దు. అయినా సరదాగా చూసేవారూ ఉన్నారు. కాకపోతే దానికన్నా ప్రమా దం ఏమంటే సీరియళ్లు చూడటం అంటువ్యాధిగా మారడం. ఆ వేళకు బంధువు వచ్చినా పగవాడిగా అనిపిస్తాడు. లేదా తన పిల్లలో, భర్తనో క్రికెట్ చూడాలని రిమోట్ ఇవ్వమంటే వారి మీద వీరికి వచ్చే కోపం అంతా ఇంతా కాదు. ఇలాంటి వారి సంఖ్య ఎక్కువవుతున్నది. టీవీ చానళ్లు ఏదో కాలక్షేపం కోసం హింసా ప్రవృత్తి ఉన్న సీరియళ్లను తీస్తున్నాయిలే అని ఎవరికివారే ఉదాసీనంగా ఊరుకుంటే ఎలా అటువంటి ఫార్ములాతో ఓ సీరియల్ విజయవంతమైందని అనుకోండి! మరో నిర్మాత అలాగే కుట్రలు నిండిన సీరియల్ తీసి దానికి రేటింగ్ పెరిగితే, మళ్లీ నేర ప్రవృత్తి ఉన్న మహిళలను కథా నాయికలుగా చేసి మరో సీరియల్ తీస్తారు. అలా కాకుండా మంచి కథనాలతో ప్రబోధాత్మకంగా, వినోదాత్మకంగా, టీవీ ముందు కొంత సమయం గడిపినా ఏదో ఒకటి నేర్చుకోవడమో, తెలుసుకునేలా సీరియళ్లు ఉండాలి. అప్పుడే మానసిక ఆందోళనలు కలగకుండా ప్రశాంతంగా ఉండవచ్చు

## కోల్‌కతాలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గైడ్‌లైన్స్.. వీటితో టూర్ సాఫీగా..











పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా చరిత్ర, కళ, సంస్కృతి అద్భుతమైన కలయిక. ఈ నగరం దాని మార్కెట్లు, వలసరాజ్యాల వాస్తుశిల్పం, విలాసవంతమైన పండుగలు, స్థిరమైన పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందింది. ఈ నగరంలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ చేయవచ్చు. యాత్రను ప్లాన్ చేయడంలో సహాయపడటానికి కొన్ని గైడ్ లైన్స్ మీ కోసం.. పర్యావరణ అనుకూల హోటళ్లను ఎంచుకోండి: ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గడపడానికి సులభమైన అడుగు ఏమిటంటే, మీకు స్థిరమైన బస ఉండేలా చూసుకోవడం. శక్తి వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను తగ్గించడం, నీటిని సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకున్న పర్యావరణ అనుకూల గెస్ట్‌హౌస్‌లు, హోటళ్ళు కోల్‌కతాలో పుష్కలంగా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ, రీసైక్లింగ్ ప్రోగ్రామ్‌లతో ఉన్న వసతి కోసం చూడండి. కొన్ని హోటళ్ళు సేంద్రీయ భోజనాన్ని కూడా అందిస్తాయి. వాటి అలంకరణ, కార్యకలాపాల కోసం స్థానిక సంస్కృతిని ఉపయోగిస్తాయి. అటువంటి ప్రదేశాలలో బస చేయడం కార్బన్ పాదముద్రను తగ్గించడమే కాకుండా, స్థిరత్వంపై దృష్టి సారించే వ్యాపారాలకు కూడా సహాయపడుతుంది.

పర్యావరణ అనుకూల ప్రజా రవాణా ఎంపికలను పరిగణించండి: కోల్‌కతా పసుపు టాక్సీలు, ట్రామ్‌లు, బస్సులు, కోల్‌కతా మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలతో చాలా అభివృద్ధి చెందింది. మీరు నగరం గుండా ప్రయాణిస్తుంటే ట్రామ్ వ్యవస్థ ఒక గొప్ప మార్గం. ఇది ఆసియాలోని పురాతన ట్రామ్ వ్యవస్థలలో ఒకటి. పర్యాటకులుగా చూడటం కూడా సరదాగా ఉంటుంది. తక్కువ దూరాలకు కారు తీసుకోవడానికి బదులుగా నడవడానికి ట్రై చేయండి చేయండి. కోల్‌కతాలోని అనేక ప్రదేశాలు మైదాన్, విక్టోరియా మెమోరియల్ చుట్టూ ఉన్న అనేక మైదానాలు వంటి నడవడానికి అనుమతిస్తాయి.

పర్యావరణ అనుకూల స్థానిక విక్రేతల నుండి కొనుగోలు చేయండి: కోల్‌కతా చిన్న వ్యాపారాలతో నిండిన నగరం. ఇది చేతివృత్తులవారికి కేంద్రంగా ఉంది. భోజనాల కోసం బయటకు వెళ్ళేటప్పుడు, ముందుగా స్థానిక విక్రేతలు, ఉత్పత్తులను తనిఖీ చేయండి. పర్యావరణ అనుకూల వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, సేంద్రీయ, స్థానికంగా లభించే కాలానుగుణ ఆహారాన్ని అందించే ప్రదేశాలలో తినడానికి ప్రయత్నించండి. కోల్‌కతాలోని అనేక రెస్టారెంట్లు వ్యర్థాలను తగ్గించడం, శాఖాహార ఆహారాన్ని అందించడం ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అనుసరిస్తున్నాయి. మీరు సావనీర్‌ల కోసం చూస్తున్నట్లయితే, దక్షిణాపన్, న్యూ మార్కెట్‌ను సందర్శించి, జనపనార, బంకమట్టి ఉపయోగించి చేతితో తయారు చేసిన వస్తువులు తీసుకోండి.

పార్కులు, ఉద్యానవనాలను సందర్శించండి: ఇతర మెట్రోపాలిటన్ నగరాల మాదిరిగానే, కోల్‌కతాలో అందమైన ఉద్యానవనాలు పార్కులు ఉన్నాయి. ఇక్కడ తాజా గాలిని ఆస్వాదించవచ్చు. కోల్‌కతాలో మీ దృష్టిని ఆకర్షించే రెండు పార్కులు న్యూ టౌన్‌లోని ఎకో పార్క్, మైదాన్. హౌరాలోని ఇండియన్ బొటానిక్ గార్డెన్ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద, పురాతన బొటానికల్ గార్డెన్‌లలో ఒకటి. గ్రేట్ బన్యన్ ట్రీ వంటి లెక్కలేనన్ని వృక్ష జాతులను కలిగి ఉన్నందున ప్రక్రుతి ప్రేమికులను ఆకర్షిస్తాయి.

పర్యావరణ పర్యటనలు, స్థానిక అనుభవాలు: మీ ప్రయాణాన్ని విలువైనదిగా చేసుకోవడానికి, పర్యావరణ పర్యటనలు లేదా సంరక్షణ లక్ష్యంగా ఉన్న సాంస్కృతిక అనుభవాల గురించి ఆలోచించండి. మీరు కోల్‌కతా నుంచి కొన్ని గంటల దూరంలో ఉన్న సుందర్‌బన్స్‌ను సందర్శించవచ్చు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులు, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. ఈ పర్యటనలు ఎక్కువగా ఈ ప్రాంతం ప్రత్యేకమైన జీవవైవిధ్యం, సంరక్షణ గురించి అవగాహన కల్పించడంపై కేంద్రీకృతమై ఉన్నాయి. దుర్గా పూజ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా మీరు జరుపుకోవచ్చు,

# మీకు కోపం ఎక్కువగా వస్తుందా

**నిపుణులు చెప్తున్న టిప్స్ ఇవే!**

**మనిషికి కోపం రావడానికి కారణాలనేకం**

**దీన్ని ఎలా అదుపులో ఉంచుకోవాలో తెలుసా**



ఎదుటి వ్యక్తి ప్రవర్తన నచ్చకపోయినా, చెప్పిన పని చేయకపోయినా, మనతో దురుసుగా మాట్లాడినా, అవమానించినా, మన లక్ష్య సాధనలో విఫలమైనా కోపం రావొచ్చు. మనిషికి ఉండే ఏడు సార్వత్రిక భావోద్వేగాల్లో కోపం ఒకటని నిపుణులు చెబుతున్నారు. కోపం అనేది సమస్య కాదని, దాన్ని ఎలా నియంత్రిస్తాం, వ్యక్తపరుస్తాం అనే దానిలోనే అసలు సమస్య ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో కోపాన్ని ఎలా అదుపులో ఉంచుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!ఎవరి నుంచైనా ముప్పు పొంచి ఉందని తెలిసిన వెంటనే మనలోని ప్రమాద హెచ్చరిక వ్యవస్థ క్రియాశీలమవుతుందంటున్నారు నిపుణులు. అప్పుడు మన దృష్టి మొత్తం ఆ ముప్పుపై కేంద్రీకృతమవుతుందని చెబుతున్నారు. ప్రాణ రక్షణ స్థితిలో మన దేహం తీవ్రమైన కోపం, హింసాభావంతో నిండిపోతుందని పేర్కొంటున్నారు. మామూలుగా ఆవేశం మన కడుపులో మొదలై, ముఖంపైకి వచ్చి, మనల్ని వికృతంగా ముఖం పెట్టేలా, పిడికిలి బిగించేలా చేస్తుందని పేర్కొంటున్నారు. అరుపు రూపంలో శరీరం నుంచి బయటికి వస్తుందని చెబుతున్నారు. స్వల్పకాలంలో కోపం శక్తివంతమైనదిగా, ప్రతిఫలదా యకంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీని ద్వారా తాను కోరుకున్నది పొందుతానని భావించడం కొందరి క్షణికావేశానికి కారణమంటున్నారు. దీని విపరిణామాల మొదటి లక్షణం సంబంధాలను దెబ్బతీస్తుందని హెచ్చరిస్తున్నారు. చాలా సందర్భాల్లో బంధువులు, మిత్రులు దూరమైపోతారని తెలియజేస్తున్నారు. అది మనల్ని ఒంటరిగా చేస్తుందట. చాలామంది గాయపడతామనే భయంతో, తమను తాము రక్షించుకోలేమేమోనన్న అనుమానంతో, లేదా అన్యాయం జరుగుతుందేమోనన్న భయంతో స్పందిస్తారని వివరిస్తున్నారు.కోప రుగ్మతకు స్పష్టమైన నిర్ధారణ లేదట. కానీ, మానసిక వైద్య నిర్ధారణ మాన్యువల్‌లో దీనిని 'ఇంటర్మిటెంట్ ఎక్స్‌ప్లోసివ్ డిజార్డర్' అని చేర్చారు. ఇది దూకుడు ప్రేరణలను నియంత్రించడంలో వైఫల్యాన్ని సూచిస్తుందంటున్నారు నిపుణులు. పునరావృత ప్రవర్తనా విస్ఫోటనాల ద్వారా వ్యక్తమవుతూ ఉంటుందని చెబుతున్నారు. ఇది కుంగుబాటు, ఆందోళన, పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (గాయం), మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలు, మరెన్నో విభిన్న మానసిక ఆరోగ్య సమస్యలలో కనిపిస్తుందని పేర్కొంటు న్నారు. అంతే కాకుండా కోపం అనేది నిద్రలేమి సమస్యకూ దారి తీస్తుందన్నారు. ఈ క్రమంలో అనవసరంగా కోపం వచ్చే వాళ్లకు కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. కోపానికి కారణమయ్యే అంశాలను అంటే పరిసరాలు, వ్యక్తులను గుర్తించి దూరంగా ఉండాలంటున్నారు.భావోద్వేగాలను నియంత్రించుకోడానికి మొట్టమొదటి సూత్రం మనల్ని మనం సంభాళించుకోవాలని తెలియజేస్తున్నారు. ఆ తర్వాత దాన్ని అధిగమించడానికి జ్ఞానం, బలం, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఉండాలని చెబుతున్నారు.శ్రమలేని, నెమ్మదైన యోగా లాంటి వ్యాయామాలు కండరాలను సడలించి, ప్రశాంతతను కలిగిస్తాయని పేర్కొంది.కోపాన్ని తగ్గించుకోవడానికి ఉపకరించే వ్యూహాన్ని ఎంచుకోవాలని సూచిస్తున్నారు. ఇందులో శ్వాసను నెమ్మదింపజేయడం, ఊహాత్మక చిత్రాలు చూడటం, మన ఆలోచనలను విశ్లేషించడం, కొంత సమయం తీసుకుని పరిసరాలను మార్చుకోవడం లేదా విశ్రాంతి నైపుణ్యాలను ఉపయోగించడం వంటివి ఉండొచ్చని వివరిస్తున్నారు.మనస్తత్వవేత్తలు కోపానికి పలు థెరపీలు సూచిస్తున్నారు. కాగ్నిటివ్- బి- హేవియర్ థెరపీ, కంపాషన్- పోకస్డ్ థెరపీ వంటివి ఇందులో ఉన్నాయట.

## బ్లాక్ వాటర్ అంటే ఏమిటి ఈ నీటిని తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటంటే..



సెలబ్రిటీల జీవితం గురించి తెలుసుకోవడానికి అభిమానులు చాలా ఉత్సాహాన్ని చూపిస్తారు. సెలబ్రేటీలు ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకూ తినే ఆహారం, తాగే నీరు వరకూ ప్రతి విషయాన్ని తెలుసుకునేందుకు ఆసక్తిని చూపిస్తారు. చాలా మంది సెలబ్రిటీలు బ్లాక్ నీటిని తాగుతూ కనిపిస్తారు. అయితే ఈ బ్లాక్ నీటికి, సాధారణ నీటికి మధ్య తేడా ఏమిటో మీకు తెలుసా ఇది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందంటే క్రికెటర్లు అయినా, బాలీవుడ్ స్టార్లు అయినా, సెలబ్రిటీలు తమ స్టైల్, ఫిట్‌నెస్, ఆహారపు అలవాట్లకు సంబంధించిన వార్తలతో చర్చల్లోనే ఉంటారు. ఎందుకంటే అభిమానులు సెలబ్రిటీల గురించి ప్రతిదీ తెలుసుకోవాలనుకుంటున్నారు. విరాట్ కోహ్లీ నుంచి శ్రుతి హాసన్ , మలైకా అరోరా వరకు ప్రతి ఒక్కరూ బ్లాక్ వాటర్ తాగడం చూస్తారు. నీరు మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. తద్వారా తాగే నీటిలో ఎటువంటి మలినాలు ఉండవు. సహజంగా లభించే నీటిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. ప్రస్తుతం బ్లాక్ వాటర్ సెలబ్రిటీలలో బాగా ప్రాచుర్యం పొందింది. బ్లాక్ వాటర్ సాధారణ నీటి కంటే ఎందుకు భిన్నంగా ఉంటుంది ఈ రోజు ఆ విషయాలను తెలుసుకుందాం.

సెలబ్రిటీలు బ్లాక్ వాటర్ తాగుతారు. దీని రుచి దాదాపు సాధారణ నీటి మాదిరిగానే ఉంటుంది. అయితే ఈ నీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఈ నల్ల నీళ్ళను ప్రత్యేకంగా చూపించేందుకు ఈ నీటిలో పోషక విలువలు వంటి అనేక కారణాలు ఉన్నాయి. ఈ నీళ్ళు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్లాక్ వాటర్ ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం. స్థాయి తేడా సెలబ్రిటీలు త్రాగే బ్లాక్ వాటర్ ఆల్కలీన్ వాటర్. సాధారణ నీటి 6 నుంచి 7 మధ్య ఉన్నప్పటికీ.. ఈ బ్లాక్ వాటర్ 7 కంటే ఎక్కువగా ఉంటుంది. అంటే 8 లేదా 9. ఇది శరీరంలోని ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కనుక ఈ వాటర్ ఆమ్ల సమస్యను కలిగించదు. ఇది మీ చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫిట్‌గా ఉండటానికి సహాయపడుతుంది. ఖనిజ లవణాలు ఎక్కువ కొన్ని ఖనిజాలు నీటిలో సహజంగా కనిపిస్తాయి. అయితే నీటిని ఫిల్టర్ చేసినప్పుడు.. కొన్నిసార్లు ఈ ఖనిజాలు నాశనమవుతాయి. బ్లాక్ వాటర్ లో అనేక ఖనిజాలను విడిగా కలుపుతారు. ఇవి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బ్లాక్ వాటర్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటంటే ఆల్కలీన్ బ్లాక్ వాటర్ తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. దీని %జూం% స్థాయి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. సాధారణ నీటి కంటే బ్లాక్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఎక్కువ సహాయపడుతుంది. దీనితో పాటు బ్లాక్ వాటర్ వల్ల రక్తంలో చక్కెర నియంత్రణ, మెరుగైన నిద్ర, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వంటి కొన్ని ఇతర ప్రయోజనాలు కూడా పరిగణించబడతాయి. ఎముకలు బలంగా ఉంటాయి. ఇది తెలుసుకోవడం ముఖ్యం బ్లాక్ వాటర్ ఎంత ప్రయోజనకరంగా ఉంటుందనే విషయంపై చాలా పరిమితమైన శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. ఈ బ్లాక్ వాటర్ ఎటువంటి వ్యాధిని నయం చేయడంలో సహాయపడదు. ఆల్కలీన్, ఖనిజాల పరిమాణం కారణంగా ఈ నీటిని తాగడం ఆరోగ్యంగా ఉండటానికి ఒక ఎంపికగా మాత్రమే త్రాగవచ్చు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీ ఆహారంలో బ్లాక్ వాటర్‌ను చేర్చుకునే ముందు, ఖచ్చితంగా వైద్యుడిని లేదా సర్టిఫైడ్ డైటీషియన్‌ను సంప్రదించండి.

# పొద్దున్నే వర్చువల్ కాల్.. కట్ చేస్తే 600 మంది ఉద్యోగులు రోడ్డు మీదకు

## ముందస్తు సమాచారం లేకుండా తీసేసిన పేపాల్




అమెరికన్ ఫిన్‌టెక్ దిగ్గజం 'పేపాల్' తన ప్రపంచవ్యాప్త కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా భారతదేశంలోని పలు బృందాల్లో భారీగా ఉద్యోగులను తొలగించింది. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లలోని సాంకేతిక, ఇంజనీరింగ్, ఆపరేషన్స్, పేమెంట్స్, ఫైనాన్స్ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితమయ్యారు. అయితే భారతదేశంలో జరిగిన ఉద్యోగ కోతల సంఖ్యపై కంపెనీ యాజమాన్యానికి.. ఇతర వర్గాల సమాచారానికి మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. భారత కార్యకలాపాల నుంచి దాదాపు 600 మంది (మొత్తం ఉద్యోగులలో 10 శాతం) సిబ్బందిని తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలుపగా.. కంపెనీ ప్రతినిధి ఆ గణాంకాలను ఖండించారు. ఆగస్టు 31 నాటికి సుమారు 220 మంది (భారత్‌లోని మొత్తం 6,000 మంది సిబ్బందిలో 4 శాతం) ఉద్యోగులు మాత్రమే తగ్గారని కంపెనీ వెల్లడించింది. బాధిత ఉద్యోగుల కథనం ప్రకారం.. వారికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే సోమవారం ఉదయం సడన్‌గా వర్చువల్ కాల్‌లో చేరాలని ఆదేశించారు. ఆ కాల్ ముగిసిన వెంటనే సిస్టమ్ యాక్సెస్‌ను రద్దు చేసి, అనంతరం లేఆఫ్ ఇమెయిల్స్ పంపారు. ఉద్యోగ విరమణ పరిహారంగా ఒక నెల జీతం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, పూర్తి పరిష్కారానికి సంబంధించిన స్పష్టమైన వివరాలు ఇంకా అందలేదని బాధితులు పేర్కొన్నారు. దీర్ఘకాలిక వృద్ధి, ప్రపంచవ్యాప్త కార్యకలాపాలను సరళీకృతం చేసేందుకు గతంలో ప్రకటించిన బహుళ-సంవత్సరాల ప్రణాళికలో భాగమే ఈ నిర్ణయమని పేపాల్ ప్రతినిధి స్పష్టం చేశారు. రాబోయే 2 నుండి 3 సంవత్సరాలలో తన అంతర్జాతీయ ఉద్యోగుల సంఖ్యలో 20 శాతం (సుమారు 4,760 ఉద్యోగాలు) తగ్గించడం ద్వారా కనీసం $1.5 బిలియన్ల పొదుపు సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దీని ఆధారంగానే ఐర్లాండ్‌లో కూడా 164 మందిని (12 శాతం) తొలగించారు. కాగా, అమెరికా వెలుపల పేపాల్‌కి చెందిన అతిపెద్ద టెక్నాలజీ హబ్‌లలో భారతదేశం ఒకటి. 2008లో చెన్నైలో మొదటి అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన పేపాల్, తదనంతరం బెంగళూరు, హైదరాబాద్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించే పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మంచిగా పని చేసినా ఉద్యోగం తీసేస్తున్నారు.. వీసా కంపెనీ ఉద్యోగి ఆవేదన.. రెండు రోజు క్రితం ప్రముఖ రైడ్ షేరింగ్ దిగ్గజం ఉబెర్ తమ సంస్థలో భారీ స్థాయిలో ఉద్యోగాల కోత విధిస్తున్నట్లు ప్రకటించింది. గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 10 శాతం మందిని, అంటే సుమారు 3,300 మంది ఉద్యోగులను తొలిగిస్తున్నట్లు స్పష్టం చేసింది. 2020 పాండెమిక్ తర్వాత ఉబెర్ చేపట్టిన అతిపెద్ద లేఆఫ్స్ ఇవే కావడం గమనార్హం. సంస్థలో నిర్ణయాల ప్రక్రియను వేగవంతం చేయడానికి, నిపుణులైన బృందాల నిర్మాణం కోసం మేనేజ్‌మెంట్ పొరలను తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉబెర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు తెలిపారని సమాచారం. ఈ చర్యల్లో భాగంగా మేనేజర్ల సంఖ్యను 20 శాతం వరకు తగ్గించారు. ఇంజనీరింగ్, డేటా సైన్స్, ఆపరేషన్స్ మరియు మేనేజ్‌మెంట్ టీమ్‌లతో పాటు పలు చిన్న మైక్రో-టీమ్‌ల పై ఈ లేఆఫ్స్ ప్రభావం పడింది. భారతదేశంలోని ఉబెర్ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు కూడా ఈ ఉద్యోగాల కోతకు గురయ్యారు. ఉద్యోగుల తొలగింపుతో పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలను కూడా ఉబెర్ కఠినతరం చేసింది. రిమోట్‌గా పనిచేస్తున్న ఉద్యోగులందరినీ తిరిగి ఆఫీసులకు రావాలని ఆదేశించింది. భవిష్యత్తులో కేవలం 1 శాతం మందికి మాత్రమే వర్క్ ఫ్రమ్ హోమ్ సదుపాయం ఉంటుందని పేర్కొంది.

# ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్ వచ్చే వారం ఐపీఓల జాతర ఆరు కంపెనీలు వచ్చేస్తున్నాయ్




మహారాష్ట్రకు చెందిన ప్రముఖ స్పెషాలిటీ కెమికల్స్ తయారీ సంస్థ 'ప్రసోల్ కెమికల్స్' తన రూ. 500 కోట్ల ప్రాథమిక పబ్లిక్ ఆఫరింగ్ ను సెప్టెంబర్ 8న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభించనుంది. ఈ ఐపీఓ సెప్టెంబర్ 10 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఈ ఇష్యూ ద్వారా కొత్తగా షేర్లను జారీ చేసి రూ. 80 కోట్లు సమీకరించాలని యోచిస్తుండగా.. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు రూ. 420 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఈ ఐపీఓ ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ. 643 నుండి రూ. 676గా నిర్ణయించారు. దీని ఆధారంగా కంపెనీ మార్కెట్ విలువను సుమారు రూ. 4,000.8 కోట్లుగా అంచనా వేస్తున్నారు. బిడ్డింగ్ ప్రారంభానికి ఒక రోజు ముందు.. సెప్టెంబర్ 7న యాంకర్ బుక్ తెరుచుకుంటుంది. షేర్ల కేటాయింపు సెప్టెంబర్ 11 నాటికి ఖరారయ్యే అవకాశం ఉండగా.. సెప్టెంబర్ 16న స్టాక్ ఎక్స్ఛేంజీలలో షేర్లు లిస్ట్ కానున్నాయి. మొత్తం ఇష్యూలో 50 శాతాన్ని అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 35 శాతాన్ని రిటైల్ పెట్టుబడిదారులకు, మిగిలిన 15 శాతాన్ని సంస్థాగేతర పెట్టుబడిదారులకు కేటాయించారు. తాజా ఇష్యూ ద్వారా వచ్చే నికర రాబడిలో రూ. 60 కోట్లను కంపెనీ బకాయి ఉన్న రుణాలను తీర్చడానికి ఉపయోగిస్తుంది. 1992లో స్థాపించబడిన ప్రసోల్ కెమికల్స్.. అసిటోన్, ఫాస్ఫరస్ ఆధారిత స్పెషాలిటీ రసాయనాలతో పాటు సుమారు 150 రకాల ప్రత్యేక ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఇవి లూబ్రికెంట్లు, పెయింట్లు, ఫార్మా, వ్యవసాయం, వ్యక్తిగత సంరక్షణ పరిశ్రమలలో విరివిగా ఉపయోగపడుతున్నాయి. ఆర్థిక ప్రదర్శన విషయానికి వస్తే.. మార్చి 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ రూ. 1,232.5 కోట్ల ఆదాయంతో రూ. 83.1 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఐపీఓకి మర్చంట్ బ్యాంకర్‌గా వ్యవహరిస్తోంది. ఇన్వెస్టర్లకు పండగే పండగ.. సెప్టెంబర్‌లో రూ. 70 వేల కోట్ల ప్రాసోల్ కెమికల్స్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన అరడజను (6) ప్రముఖ మెయిన్‌బోర్డ్ కంపెనీలు తమ తొలి పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా నిధులు సమీకరించడానికి మార్కెట్లోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించాయి. ప్రైమరీ మార్కెట్లో ఉన్న అనుకూలమైన వాతావరణాన్ని సొమ్ము చేసుకునేందుకు కంపెనీలు వరుసగా రేసులోకి వస్తున్నాయి. వచ్చే వారం సబ్‌స్క్రిప్షన్ కోసం రానున్న మెయిన్‌బోర్డ్ కంపెనీల వివరాలు ఇవే: ప్రసోల్ కెమికల్స్ స్పెషాలిటీ కెమికల్స్ తయారీ సంస్థ అయిన ప్రసోల్ కెమికల్స్ రూ. 500 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా సెప్టెంబర్ 8న ఐపీఓను ప్రారంభించనుంది. ఇష్యూ ధరను ఒక్కో షేరుకు రూ. 643-676గా నిర్ణయించారు. ఈ బిడ్డింగ్ సెప్టెంబర్ 10న ముగుస్తుంది. కనోహర్ ఎలక్ట్రికల్స్ ఎలక్ట్రికల్ ఉపకరణాలు, మౌలిక వసతుల రంగంలో ఉన్న ఈ కంపెనీ కూడా వచ్చే వారమే పెట్టుబడిదారుల ముందుకు రానుంది. గ్లాస్ వాల్ సిస్టమ్స్ (+శ్రీఖంం ఝిశ్రీశ్రీ ూఎరవఎం): ఆర్కిటెక్చరల్ అండ్ ప్రాసెస్డ్ గ్లాస్ ఫ్యాబ్రికేషన్ రంగంలో ప్రముఖ స్థానంలో ఉన్న గ్లాస్ వాల్ సిస్టమ్స్ కంపెనీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ రియల్ ఎస్టేట్ మరియు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను చేపట్టే ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ మార్కెట్ నుంచి నిధులు సేకరించడానికి సన్నాహాలు పూర్తి చేసుకుంది. ఆర్సిల్ ఆస్తి పునర్నిర్మాణ రంగానికి చెందిన ప్రముఖ సంస్థ ఆర్సిల్ కూడా ఐపీఓ రేసులో నిలిచింది. వీగాలాండ్ డెవలపర్స్ దక్షిణ భారతదేశానికి చెందిన ప్రముఖ నిర్మాణ రంగా సంస్థ వీగాలాండ్ డెవలపర్స్ వచ్చే వారం సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించనుంది. ఈ ఆరు మెయిన్‌బోర్డ్ ఐపీఓలతో పాటు పలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఐపీఓలు కూడా వచ్చే వారం లైన్లో ఉన్నాయని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. పబ్లిక్ ఇష్యూలలో పెట్టుబడి పెట్టాలనుకునే రిటైల్, హెచ్‌ఎన్ఐ ఇన్వెస్టర్లకు రాబోయే వారం మంచి అవకాశాలను అందించనుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# పోలీసులమంటూ కాల్.. కూతురు పెళ్లి కోసం దాచిన రూ.1.2 కోట్లు లాగేసుకున్నారు..






జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక దిగ్భ్రాంతికర ఘటనలో, సైబర్ నేరగాళ్లు సుమారు రెండు నెలల పాటు ఒక వ్యక్తిని 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భయభ్రాంతులకు గురిచేసి, అతని వద్ద నుండి ఏకంగా రూ. 1.20 కోట్లు కొల్లగొట్టారు. సీబీఐ అధికారులుగా నటిస్తూ బాధితుడిని లొంగదీసుకుని ఈ నేరానికి పాల్పడినట్లు బుధవారం పీటీఐ వార్తా సంస్థ వెల్లడించింది. సాహిబ్‌గంజ్ డీఎస్పీ (హెడ్‌క్వార్టర్స్) రవికాంత్ సావో తెలిపిన వివరాల ప్రకారం, బాధితుడు గౌతమ్ చంద్ర దాస్‌కు గత జూన్ నెలలో మొదటిసారిగా ఒక అపరిచిత ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తనను సీబీఐ సీనియర్ అధికారి ప్రదీప్ సింగ్‌గా పరిచయం చేసుకున్నాడు. గౌతమ్ చంద్ర దాస్‌పై తీవ్రమైన చట్టపరమైన కేసు నమోదైందని, ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేసే అవకాశం ఉందని బెదిరింపులకు దిగాడు. దాంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితుడిని తమ కంట్రోల్‌లోకి తెచ్చుకున్న సైబర్ ముఠా, అతడు నిరంతరం తమ నిఘాలోనే ఉన్నాడని నమ్మిస్తూ వీడియో కాల్స్ ద్వారా 'డిజిటల్ అరెస్టు'లో ఉంచారు. ఈ మోసాన్ని మరింత నిజమనిపించేలా చేయడానికి నేరగాళ్లు పక్కా పథకం ప్రకారం ఒక నకిలీ కోర్టు గది సెటప్‌ను కూడా సృష్టించారు. దాదాపు మూడు సందర్భాల్లో వీడియో కాల్స్ ద్వారా దాస్‌ను ఆ బూటకపు సీబీఐ కోర్టు ముందు హాజరుపరిచినట్లు నమ్మించారు. ఆ విచారణల సాకుతో అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భారీగా జరిమానాలు విధిస్తామని, జైలుకు పంపుతామని తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. కేసు నుండి బదిలీ చేస్తామని, అరెస్టు కాకుండా కాపాడుతామని నమ్మబలుకుతూ దాదాపు 10 విడతల్లో వివిధ బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేయించుకున్నారు. రూ. 22 కోట్ల లాభం చూపించి రూ. 2.2 కోట్లు కొట్టేశారు.. స్టాక్ ట్రేడింగ్ పేరుతో నట్టేట మునిగిన ప్రైవేట్ ఉద్యోగి. తన కూతురి వివాహం కోసం ఎంతో కష్టపడి దాచుకున్న రూ. 1.20 కోట్ల మొత్తం సొమ్మునూ ఆ ముఠా చెప్పిన ఖాతాలకు బదిలీ చేసిన తర్వాత గానీ దాస్‌కు తాను మోసపోయానని బోధపడలేదు. చివరకు ఈ విషయాన్ని తన బంధువుకు తెలియజేసి, ఆయన సలహాతో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తక్షణమే కేసు నమోదు చేశారు. ఈ నేరం వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించడానికి పోలీసులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) రంగంలోకి దించారు. నేరగాళ్లు ఉపయోగించిన మొబైల్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు, ఆర్థిక లావాదేవీలను సిట్ బృందం సమగ్రంగా పరిశీలిస్తోందని డీఎస్పీ సావో తెలిపారు. మోసపోయిన సొమ్ము ఏ ఖాతాల్లోకి వెళ్లిందో తెలుసుకునేందుకు 'మనీ ట్రయిల్'ను శోధిస్తున్నామని, త్వరలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# క్రూడ్ ఆయిల్ మంటలు.. స్టాక్ మార్కెట్లో ఒక్కరోజులో రూ.2 లక్షల కోట్ల సంపద ఆవిరి..



అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల పరిణామాలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లతో పాటు ఆసియా ఈక్విటీ విపణులను తీవ్ర కల్లోలానికి గురిచేశాయి. ముడి చమురు ధర బ్యారెల్‌కు ఏకంగా $96 సమీపానికి చేరడం, అమెరికా 10-ఏళ్ల ప్రభుత్వ బాండ్ ఈల్డ్స్ 4.81 శాతానికి ఎగబాకడంతో దలాల్ స్ట్రీట్‌లో బుధవారం నాడు నిధుల ఉపసంహరణ వెల్లువెత్తింది. ట్రేడింగ్ వ్యవధిలో బిఎస్ఈ సెన్సెక్స్ 809 పాయింట్లు కోల్పోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 23,800 యొక్క కీలకమైన మద్దతు స్థాయి కంటే దిగువకు జారిపోయింది.బుధవారం నాటి ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 473 పాయింట్ల నష్టంతో 76,471 వద్ద ప్రారంభమైంది. విదేశీ నిధుల వైదొలగుదల తీవ్రం కావడంతో ఒకానొక దశలో 1.05 శాతం (809 పాయింట్లు) పడిపోయి 76,135 వద్ద నిలిచింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ-50 సూచీ 197 పాయింట్ల నష్టంతో 23,858 వద్ద ప్రారంభమై.. తరువాత 269 పాయింట్లు (1.1 శాతం) తగ్గి 23,786 స్థాయి వద్ద ముగిసింది. చమురు ధరల పెరుగుదల అంతర్జాతీయ ద్రవ్యోల్బణాన్ని పెంచి, కేంద్రీయ బ్యాంకులు సుదీర్ఘకాలం వడ్డీ రేట్లను గరిష్టంగానే ఉంచేలా బలవంతం చేస్తుందనే భయాలు మదుపరులలో వ్యక్తమవుతున్నాయి. బాండ్ రాబడులు 5 శాతం సరిహద్దును తాకితే స్టాక్ మార్కెట్లలో మరింత తీవ్రమైన పతనం చోటుచేసుకుంటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఆసియా వ్యాప్తంగా నిక్కీ 225 సూచీ 2.9 శాతం, దక్షిణ కొరియా కోస్పి 3.08 శాతం మేర దెబ్బతిన్నాయి. ఈ ఊగిసలాట మధ్య లభించిన ఏకైక ఉపశమనం డాలర్‌తో రూపాయి మారకపు విలువ 4 పైసలు బలపడి 94.91 వద్ద ప్రారంభం కావడమే. స్టాక్ మార్కెట్‌కు పొంచి ఉన్న పెను ప్రమాదం.. కొంపలు ముంచబోతున్న ఖా దీశీఅన్ అవశ్రీఁస మరోవైపు ప్రాథమిక విపణిలో కూడా ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. బుధవారం లిస్టవుతున్న అను ప్రాజెక్ట్స్ షేర్లు ఇష్యూ ధర కంటే రూ.7 డిస్కౌంట్‌తో గ్రే మార్కెట్‌లో ట్రేడ్ అవ్వడం బలహీన వాతావరణాన్ని సూచిస్తోంది. నేడు దీపా జ్యువెలర్స్, రేజ్ ఆఫ్ బిలీఫ్, హై-హై మారిటైమ్, ఫార్మ్ పీస్ ఐపీఓలు రెండో రోజు ముగింపునకు చేరుకోగా, పర్పుల్ స్టైల్ ల్యాబ్స్ తో పాటు మరికొన్ని ఎస్ఎంఈ ఐపీఓలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈరోజే చివరి రోజు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై బీసీసీఐ క్లారిటీ..



రోహిత్ శర్మ వన్డే భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు బీసీసీఐ చెక్ పెట్టింది. టీమిండియా మాజీ కెప్టెన్ అద్భుతంగా ఆడుతున్నాడని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. రోహిత్ భవిష్యత్తుపై అనవసరమైన ఊహాగానాలకు ఆజ్యం పోయొద్దని సూచించారు. దీంతో ప్రస్తుతానికి వన్డే జట్టులో రోహిత్ స్థానానికి ఎలాంటి ముప్పు లేదన్న సంకేతాలు వెలువడ్డాయి.గురువారం ముంబైలో జరిగిన బీసీసీఐ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం అనంతరం సైకియా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా హాజరయ్యారు. అయితే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సమావేశానికి రాలేదు. ఆయన పదవీకాలం అక్టోబర్‌లో ముగియనుంది.39 ఏళ్ల రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై కొంతకాలంగా వరుసగా వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్ నాటికి అతడి వయసు 40కి చేరనుండటంతో భవిష్యత్తుపై చర్చ జరుగుతోంది. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో లార్డ్స్ వన్డేనే రోహిత్‌కు చివరి మ్యాచ్ కావచ్చనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ మ్యాచ్‌లో రోహిత్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. భారత్ ఓడినప్పటికీ తన బ్యాట్‌తోనే విమర్శలకు సమాధానం ఇచ్చాడు.రోహిత్ కూడా తన కెరీర్‌పై వస్తున్న రూమర్స్‌పై గతంలో స్పందించాడు. బయట ఎలాంటి చర్చ జరిగినా తన దృష్టి మాత్రం మైదానంలో జట్టు విజయానికి సహకరించడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు.ప్రస్తుతం బీసీసీఐ కూడా రోహిత్ అనుభవం, ప్రదర్శనలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైకియా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. అయితే 2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ ఓపెనర్లను సిద్ధం చేసే ప్రక్రియ మాత్రం కొనసాగనుంది. యశస్వి జైస్వాల్ సహా ఇతర ఆటగాళ్లను సెలెక్టర్లు పరిశీలించే అవకాశం ఉంది.

# ఇండియా-పాక్ మ్యాచ్‌లపై ఆలోచన మారాలి వసీం అక్రమ్



భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌ను కేవలం ఒక క్రీడగా మాత్రమే చూడాలని, దానిని యుద్ధంలా భావించే ధోరణిలో మార్పు రావాలని పాకిస్థాన్ మాజీ దిగ్గజ బౌలర్ వసీం అక్రమ్ పిలుపునిచ్చాడు. ఈ మ్యాచ్‌ల పట్ల అభిమానుల్లో నెలకొన్న తీవ్రమైన భావోద్వేగాలు, వారి ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు.ఈ సందర్భంగా వసీం అక్రమ్ మాట్లాడుతూ, "భారత్-పాక్ మ్యాచ్ అంటే ఇరు దేశాల అభిమానులు తమ జట్టే విజయం సాధించాలని బలంగా కోరుకుంటారు. అయితే, క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా మాత్రమే పరిగణించాలి. ఆటలో ఒక జట్టు గెలుస్తుంది, మరొకటి ఓడిపోతుంది. ఆ ఫలితంతో సంబంధం లేకుండా జట్లు తదుపరి మ్యాచ్‌పై దృష్టి సారించాలి" అని సూచించాడు. 1970ల నాటి పగ, ప్రతీకార మనస్తత్వాన్ని నేటికీ కొనసాగించడం సరికాదని ఆయన వ్యాఖ్యానించాడు. ఖాళీగా ఉండే మెదడులోనే ఇటువంటి ప్రతికూల ఆలోచనలు ఉత్పన్నమవుతాయని, ప్రజలు వాటిని పక్కనపెట్టి ముందుకు సాగాలని అక్రమ్ హితవు పలికాడు.ఇదే క్రమంలో భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌తో తనకున్న అనుబంధాన్ని అక్రమ్ గుర్తుచేసుకున్నాడు. 2004లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తాను కామెంటేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ తొలిసారి ఇర్ఫాన్‌ను కలిశానని తెలిపాడు. తనను రోల్ మోడల్‌గా భావించే ఇర్ఫాన్‌కు అప్పట్లో కొన్ని మెళకువలు నేర్పించానని, కెరీర్ ప్రారంభంలో ఇర్ఫాన్ బౌలింగ్ యాక్షన్ తనను పోలి ఉండేదని పేర్కొన్నాడు. అయితే, ఇర్ఫాన్ పఠాన్ తరచూ సోషల్ మీడియా వేదికగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పోస్టులు పెడుతుంటారని, దానికి పాక్ అభిమానులు కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తున్న విషయాన్ని తాను గమనించానని అక్రమ్ వెల్లడించాడు.

# గంభీర్‌కు విశ్రాంతి.. ఆసియా గేమ్స్‌లో టీమిండియాను నడిపించేది ఈ దిగ్గజమే



ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్ జట్టుకు మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఐచి-నగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌కు భారత బృందాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. మొత్తం 768 మంది సభ్యులతో కూడిన భారత బృందంలో 503 మంది క్రీడాకారులు, 246 మంది అధికారులు, సహాయక సిబ్బంది, 19 మంది కంటింజెంట్ సిబ్బంది ఉన్నారు.ఆసియా గేమ్స్ సమయంలో రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గంభీర్‌కు విరామం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో లక్ష్మణ్ భారత పురుషుల జట్టు బాధ్యతలు చేపట్టనున్నారు.లక్ష్మణ్‌కు సునీల్ జోషి, హృషీకేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సహాయకులుగా వ్యవహరిస్తారు. మహిళల జట్టుకు అమోల్ ముజుందార్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు.ఇటీవలే జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. ఇంగ్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్ తర్వాత గంభీర్‌కు విశ్రాంతి ఇచ్చిన సమయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగనున్నాయి. 2022 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో రెండు జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. అప్పుడు పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించగా.. మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించారు.మరోవైపు ఆసియా గేమ్స్‌లో క్రికెట్ జట్లకు వసతి ఏర్పాట్లపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో జపాన్ క్రికెట్ సంఘం సీఈవో నవోకి అలెక్స్ మియాజీ కీలక వివరణ ఇచ్చారు. గదుల కొరత ఉన్నప్పటికీ పాల్గొనే జట్లకు హోటల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 3 వరకు టీ20 క్రికెట్ పోటీలు జరగనున్నాయి. జట్లు కోరుకుంటే తమకు నచ్చిన వసతిని స్వయంగా ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉందని మియాజీ చెప్పారు.



# ఎన్టీఆర్ 'డ్రాగన్'లో షాహిద్ కపూర్, ఆలియా భట్?

ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై–వోల్టేజ్ యాక్షన్ ప్రాజెక్ట్ 'డ్రాగన్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, ప్రముఖ నటి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు అటు బీ టౌన్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో షాహిద్ కపూర్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనుండగా, ఆలియా భట్ కీలకమైన పాత్రలో ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మరియు టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, యువ సుధా ఆర్ట్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# ప్రశాంత్ నీల్ మూవీకి సెన్సార్ కష్టాలు.. రివైజింగ్ కమిటీని ఆశ్రయించిన '418' టీమ్!




అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన హారర్ సినిమా '418' సెన్సార్ బోర్డు అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఈ సినిమాలో హారర్ సీన్లు ఎక్కువగా ఉన్నాయంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అభ్యంతరం తెలపడంతో, మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించారు. కిర్తన్ నాడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 31నే విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. అయితే సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.వీశీజఱవం ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన కిర్తన్ నాడగౌడ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు. అయితే ఒక హారర్ చిత్రంలో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉన్నాయని సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలపడం పట్ల నెటిజన్లు సోషల్ మీడియాలో సంధిస్తున్నారు. 'హారర్ సినిమాలో హారర్ సీన్లు కాక ఇంకేముంటాయి?' అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు.

# టాలీవుడ్‌లో 'లాలో' రీమేక్.. శ్రీకృష్ణుడిగా విజయ్ దేవరకొండ?



గుజరాతీలో సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన 'లాలో -- కృష్ణ సదా సహాయతే' సినిమా తెలుగు రీమేక్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అంకిత్ సకియా దర్శకత్వంలో రూపొందిన ఈ డివోషనల్–డ్రామా చిత్రం గుజరాతీలో రూ. 100 కోట్లకు పైగా వసూలు చేయగా, ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ చిత్రంలో కీలకమైన శ్రీకృష్ణుడి పాత్రలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తారంటూ జోరుగా ప్రచారం జరగగా, తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ఆ స్థానంలో రౌడీ హీరో విజయ్ దేవరకొండ కనిపించనున్నాడని ప్రచారం ఊపందుకుంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఇప్పటికే అలరించిన విజయ్ దేవరకొండ, ఇప్పుడు శ్రీకృష్ణుడి పాత్రలో నటించనున్నాడనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సాధారణ ఆటో డ్రైవర్ జీవితంలో జరిగే ఊహించని పరిణామాలు, ఆధ్యాత్మిక అనుభవాలు, శ్రీకృష్ణుడి నేతృత్వంలో సాగే ఆత్మశోధన ఈ చిత్ర ప్రధానాంశం కావడంతో తెలుగు ప్రేక్షకుల భావోద్వేగాలను హత్తుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణంలో, విజయ్ దేవరకొండ లాంటి యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరో ఈ శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారనే ప్రచారంపై మేకర్స్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది - కరీనా కపూర్



బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న దైరా (ఋఝుఎత్ఞు) చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.



# 'వీర ధీర సూరన్' దర్శకుడితో కమల్ హాసన్ కొత్త మూవీ!

కోలీవుడ్‌లో ఓ సరికొత్త క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి రానుంది. 'చిత్తా', 'వీర ధీర సూరన్' వంటి విభిన్న చిత్రాలతో టాలెంటెడ్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఎస్.యు. అరుణ్ కుమార్ తాజాగా విశ్వనటుడు ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేయబోతున్నాడు. కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సహజమైన భావోద్వేగాలు, సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను మెప్పించడంలో ప్రత్యేక శైలి కలిగిన ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన టెస్ట్ షూట్ స్టిల్స్ సోషల్ మీడియాలో లీకై నెట్టింట తెగ వైరల్ కాగా, తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో కమల్ హాసన్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, బలమైన కంటెంట్ మరియు రియలిస్టిక్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు అలాగే సాంకేతిక నిపుణుల జాబితాను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది.

I PRINTED, PUBLISHED & OWNED By M.SUNIL KUMAR at printed at Global printers #10 MIE Industrial Estate,Kallur,kurnool,Andhrapradesh. Published from Hno: 4-86-1 New postal Colony,Balaji nagar,Kurnool,Andhrapradesh- 518003.EDITOR : M.sunil kumar, #1/339/17, sree ram nagar, bharpet,near nobel college ,ram-jal road Adoni kurnool district- 518301 Andhra Pradesh. E-mail: Suryaudhayamdaily@gmail.com